


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 26 శనివారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 310
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు

- వాయుగుండంగా మారిన అల్పపీడనం
- ఉత్తర బంగాళాఖాతంలో తీవ్ర వాతావరణ మార్పులు
- పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాన్ని తాకిన ప్రభావం
- నాలుగు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- ఉత్తర కోస్తాలో శుక్రవారం భారీ వర్ష సూచన
- గంటకు 65 కిలోమీటర్ల వరకు ఈదురు గాలులు
- వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక
- దక్షిణ కోస్తాలో మొదటి నంబర్ హెచ్చరిక అమల్లో
- ఎల్లో అలర్ట్ -ఆరు జిల్లాల్లో భారీ వర్ష సూచన
- పాలకొండలో అత్యధిక వర్షపాతం - 5 సెం.మీ.
- పోర్టుల్లో మూడో నంబర్ ప్రమాద సూచిక కొనసాగింపు



విశాఖపట్నం-నవభూమి బ్యూరో

జులై 25: ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అందులో భాగంగా ఈ వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల్లో తీరాన్ని తాకిందని తెలిపింది. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ రోజు.. అంటే శుక్రవారం ఉత్తర కోస్తా జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.ఈ వాయుగుండం కారణంగా.. కోస్తా తీరంలో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించింది. అలాగే ఉత్తర కోస్తా తీరా ప్రాంతంలోని పోర్టుల్లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని స్పష్టం చేసింది.అయితే దక్షిణ కోస్తా తీరంలో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని స్పష్టం చేసింది. ఇక ఈరోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఆ క్రమంలో ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది వాతావరణ కేంద్రం. గడిచిన 24 గంటల్లో పాలకొండలో అత్యధికంగా ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించింది.

# హెచ్‌సీఏలో మరో స్కామ్

- ముగ్గురు నిందితులకు కోర్టులో బెయిల్
- ట్రెజరర్ శ్రీనివాస్, సెక్రటరీ రాజేంద్ర యాదవ్ విడుదల
- జగన్మోహన్‌రావు కస్టడీ పిటిషన్ తిరస్కరణ
- సునీల్ పిటిషన్‌పై సోమవారం వాదనలు
- సమ్మర్ క్యాంప్ పేరుతో రూ.4 కోట్లు కాజేసారా?
- తప్పుడు లెక్కలతో కోచింగ్ ఖర్చుల వివరాలు
- హెచ్‌సీఏపై మళ్లీ అక్రమాల మోప్కె
- హైకోర్టు జస్టిస్ నవీన్‌రావుకు పర్యవేక్షణ బాధ్యత

2




హైదరాబాద్-నవభూమి బ్యూరో

హెచ్‌సీఏ(హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్) అక్రమాల కేసులో ముగ్గురు నిందితులకు మల్కాజ్‌గిరి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ట్రెజరర్ శ్రీనివాస్, సెక్రటరీ రాజేంద్ర యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవితకు బెయిల్ ఇచ్చింది. మరోవైపు, జగన్మోహన్‌రావును మరోసారి కస్టడీకి ఇవ్వాలని వేసిన హెచ్‌సీఏపిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. జగన్మోహన్‌రావు, సునీల్ పిటిషన్‌పై సోమవారం వాదనలు వింటామని కోర్టు పేర్కొంది.ఇలా ఉండగా, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో మరో స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్ కు సంబంధించి సీఐడీ కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. సమ్మర్ క్యాంప్‌ల పేరుతో రూ.4 కోట్లు కాజేసినట్టు తెలుస్తోంది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు అండ్ కో, గతేడాది రాష్ట్రవ్యాప్తంగా సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించింది. ప్రతీ క్యాంప్‌లో 100 మందికి చొప్పున 2,500 మందికి పైగా క్రికెట్ కోచింగ్ ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించినట్టు

# అప్రమత్తం

- ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని సిడిఎస్ అనిల్ చౌహాన్ ప్రకటన
- యుద్ధంలో రెండో స్థానాలు లేవు
- మిలటరీ టెక్నాలజీ అప్‌డేట్ అవసరం
- యోధులు 3 స్థాయిలలో మాస్టర్లు కావాలి
- పహల్గాం దాడికి ప్రతిగా భారత్ కౌంటర్
- 9 శిబిరాలు ధ్వంసం
- 100 పైగా ఉగ్రవాదుల హతం

2




న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి లక్ష్యంగా భారత్ చేపట్టిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. రెండో వైపు నుంచి ఎలాంటి దుందుడుకు చర్యలు ఎదురైనా సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు బలగాలు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఢిల్లీలో శుక్రవారంనాడు జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, యుద్ధంలో రన్నర్-అప్ అంటూ ఉండరని తాను గతంలో కూడా చెప్పానని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఇందుకు తగ్గట్టుగా బలగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలని అన్నారు.డ్వాన్స్‌డ్ టెక్నాలజీ యుగంలో మనం ఉన్నామని, యుద్ధాల గతి మారిపోయిందని సీడీఎస్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆయుధాలు, టెక్నాలజీ పరిజ్ఞానం గురించి మిలటరీ పూర్తిగా అప్‌డేట్ కావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్‌ఫేర్, టాక్టికల్, ఆపరేషనల్ అండ్ స్ట్రాటజిక్ అనే మూడు స్థాయిల్లోనూ వారియర్లు మాస్టర్లు కావాలన్నారు. ఆయుధాలు, శాస్త్ర (నాలెడ్జ్) రెండిటిపైనా మిలటరీకి అవగాహనకు అవసరమని చెప్పారు.పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంతో ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. పాక్‌లోకి చొచ్చుకెళ్లి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇందుకు బదులుగా మే 8,9,10 తేదీల్లో భారత మిలటరీ స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులుపై దాడులకు పాక్ తెగబడింది. వీటిని భారత బలగాలు

## దేవుడికి కానుకగా వెండి రివాల్వర్?, బుల్లెట్ సమర్పించిన భక్తుడు

2

## చంద్రబాబు కేబినెట్‌లోకి అయ్యన్న పాత్రుడు..?

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో షాక్..

- హైకోర్టులో శ్రీలక్ష్మి పిటిషన్‌కు నిరాకరణ
- ఓబుళాపురం కేసులో ఆమెపై సీబీఐ విచారణకు మార్గం
- సుప్రీంకోర్టు ఆదేశాలతో మళ్లీ ప్రారంభమైన విచారణ
- గాలి జనార్దన్ రెడ్డికి లాభపడేలా లీజులు ఇచ్చిన ఆరోపణ
- డిశ్చార్జ్ పిటిషన్ తిరస్కరణతో కేసు తిరిగి తెరవబడింది
- తప్పులుంటే జైలుశిక్ష తప్పదన్న న్యాయవాదులు
- మైనింగ్ లీజుల్లో అవకతవకలకు ఆమె పాత్రపై సందేహాలు
- 2022లో డిశ్చార్జ్ అయినా ఇప్పుడు మళ్లీ విచారణ
- సీబీఐ ఆధారాలు పరిశీలించి తీర్పు వెల్లడించనుంది

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో నిరాశ ఎదురయ్యింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా శుక్రవారం దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను కొట్టివేసింది. ఇప్పటికే ఓబుళాపురం మైనింగ్ కేసులో కోర్టు.. శ్రీలక్ష్మిని నిందితురాలిగా తేల్చింది. ఇక శుక్రవారం నాటి కోర్టు తీర్పు అనంతరం.. సీబీఐ ఈ కేసులో ఆమె పాత్రపై విచారణ జరపనుంది. గాలి జనార్ధన్ రెడ్డికి గనులు కేటాయించడంలో శ్రీలక్ష్మి ముఖ్యపాత్ర పోషించారనే ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు సీబీఐ దీనిపై విచారణ జరపనుంది.ఇక ఓబుళాపురం మైనింగ్ కేసులో.. శ్రీలక్ష్మి నిర్దోషి అంటూ గతంలో తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో ఈ కేసు విచారిస్తున్న సీబీఐ.. శ్రీలక్ష్మి విషయంలో తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీన్ని విచారించిన సుప్రీం కోర్టు.. హైకోర్టులోనే ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మి పాత్ర తేల్చాలని ఆదేశాలు జారీ

# ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టు ఝలక్

- డ్రైవర్ డెడ్ బాడీ డోర్ డెలివరీ చేసిన కేసు
- రాజమండ్రి ఎస్సీ,ఎస్టీ కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

2



అమరావతి-నవభూమి ప్రతినిధి

డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ కేసు పునర్విచారణ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టతనిచ్చింది. కాగా, ఈ

# పేదరికంపై పోరు

- చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం

- పేదరికంపై పోరులో కుటుంబ సభ్యులతో పాటు చురుకైన పాత్ర
- బంగారు కుటుంబాలను స్వయంగా దత్తత తీసుకునే ప్రతిజ్ఞ
- పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా మారుతున్నదని వ్యాఖ్య
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపు
- గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని దత్తత విధానానికి ప్రోత్సాహం
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల కుటుంబాల లక్ష్యంతో సీఎం ఆదేశాలు
- ఇప్పటివరకు 5.7 లక్షల కుటుంబాలు దత్తత - 57 వేల మార్గదర్శులు నమోదు
- పల్నాడు జిల్లాలో అత్యధిక దత్తత, విశాఖపట్నం చివరలో
- దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమెటెడ్ సమాచారం పంపిణీ

2



అమరావతి-నవభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ - పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరిం

# పెళ్లి చేయకపోతే నగ్న ఫొటోలు బయటపెడతా

## బెదిరించిన యువకుడిని కొట్టి చంపేసిన యువతి అన్న



మెదక్ జిల్లా-నవభూమి బ్యూరో

మీ అమ్మాయిని ప్రేమించా.. ఆమెతో పెళ్లి చేయండి.. లేదంటే ఆమె నగ్న ఫొటోలను బయట పెడతా అంటూ ఓ యువకుడు బెదిరింపులకు దిగాడు. యువతి కుటుంబసభ్యులు ఎంతగా బతిమిలాడినా ఒప్పుకోకుండా తన మాట మీదే ఉండిపోయాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి అన్న.. సదరు యువకుడి బండరాయితో కొట్టిచంపాడు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది.

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ముగ్దూంపూర్ గ్రామానికి చెందిన యువతి, హైదరాబాద్ బోరబండకు చెందిన మహ్మద్ సాబిల్(21) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వారికి పెళ్లి చేయాలని యువతి కుటుంబసభ్యులను అడిగితే నిరాకరించారు.

దీంతో తమ పెళ్లి చేయకపోతే.. యువతితో సాన్నిహిత్యంగా ఉన్న, నగ్న ఫొటోలను బయటపెడతానని బెదిరించాడు.

2

# రాజ్యసభలో కమల్ హాసన్



- రాజ్యసభలో అడుగుపెట్టిన కమల్ హాసన్
- తమిళంలోనే ప్రమాణం చేసిన విశ్వనటుడు
- మక్కల్ నీది మయ్యం - రాజకీయం వైపు ప్రయాణం
- డీఎంకేతో పొత్తు -రాజకీయంగా కీలక మలుపు
- ఎగువ సభలోకి కమల్ హాసన్ ఎంపికపై స్పందన
- ప్రజల కోసమే అధికారాన్ని వినియోగిస్తాను -కమల్ హాసన్

2

-నవభూమి ప్రతినిధి

భారత రాజకీయాల్లో ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సినీ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ ఎట్టకేలకు పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కీలక ఘట్టం ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన

# జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు పరారీ

- మంత్రి ధనసరి సీతక్క సీరియస్
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు
- ఇద్దరు సూపర్‌వైజర్లపై వేటు
- జైలు సూపరింటెండెంట్‌కు మెమో జారీ
- బాలల ఆచూకీ లభ్యమైందన్న అధికారులు



హైదరాబాద్-నవభూమిబ్యూరో: సైదాబాద్ జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకు పోయిన ఘటనపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. జైలు సూపరింటెండెంట్ కు మెమో జారీ చేశారు. జువైనల్ హోమ్ బాలలు తప్పించుకు పోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు.

ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకు పోయారు. ఈ ఘటనపై సచివాలయంలో మంత్రికి జువైనల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువైనల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రొబేషన్ సూపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకీ లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకీ కనుక్కొనేందుకు పోలీసుల సహాయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.

# దక్షిణాసియాలో మరో యుద్ధం

- ఇరు దేశాల మధ్య ముదురుతున్న ఘర్షణలు
- పెరుగుతున్న నిరాశ్రయులు
- 800 కిలోమీటర్ల సరిహద్దుపై ఏళ్లుగా వివాదం

2



థాయ్‌లాండ్-నవభూమి ప్రతినిధి

థాయ్‌లాండ్, కంబోడియా సైనికుల మధ్య సరిహద్దు వెంబడి శుక్రవారం తెల్లవారుజామున రెండో రోజు కూడా ఘర్షణలు తీవ్రమయ్యాయి. కంబోడియా సైన్యం ఆర్టిలరీ, రాకెట్లతో భారీ ఆయుధాలను ఉపయోగించినట్టు థాయ్‌లాండ్ సైన్యం పేర్కొంది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరణాల సంఖ్య పెరుగుతోంది.థాయ్‌లాండ్ సైన్యం కథనం ప్రకారం.. కంబోడియా దళాలు ఫీల్డ్ ఆర్టిలరీ, బీఎం-21 రాకెట్ సిస్టంలను ఉపయోగించి బాంబు దాడులకు దిగాయి. థాయ్ దళాలు యుద్ధ వ్యూహానికి

# తెలంగాణలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్..

## 1500 ఎకరాల్లో.. ఆ జిల్లా దశ తిరిగినట్లే

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆదిలాబాద్‌లో కొత్త విమానాశ్రయానికి ఎయిర్‌ఫోర్స్ అనుమతి లభించగా, వరంగల్ విమానాశ్రయానికి 205 కోట్ల రూపాయలు కేటాయించనున్నారు. మామునూరు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇది 2027 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రామగుండం,

2



# పెళ్లి చేయకపోతే నగ్న ఫొటోలు బయటపెడతా

నవ వార్త




(1వపేజీ తరువాయి)మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ముగ్దుం పూర్ గ్రామానికి చెందిన యువతి, హైదరాబాద్ బోరబండకు చెందిన మహ్మద్ సాబిల్(21) కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వారికి పెళ్లి చేయాలని యువతి కుటుంబసభ్యులను అడిగితే నిరాకరించారు. దీంతో తమ పెళ్లి చేయకపోతే.. యువతితో సన్నిహితంగా ఉన్న, నగ్న ఫొటోలు బయటపెడతానని బెదిరించాడు. ఈ క్రమంలో ఫొటోలు డిలీట్ చేయాలని యువతి అన్న అఫ్సర్ (34) పలుమార్లు బతిమిలాడాడు. ఎన్నిసార్లు కోరినా ఫొటోలు డిలీట్ చేసేందుకు సాబిల్ ఒప్పుకోలేదు. దీంతో అతన్ని అడ్డు తొలగించాలని అఫ్సర్ భావించాడు. ఈ క్రమంలో మాట్లాడుకుందాం రమ్మని సాబిల్‌ను ముగ్దూంపూర్‌కు పిలిపించాడు. ఆ తర్వాత తన స్నేహితుడు సారోల్ల సంతోశ్ (39)తో కలిసి సాబిల్‌ను కారులో ఎక్కించుకుని గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. అక్కడ అఫ్సర్, సాబిల్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో కోపోద్రేక్తుడైన అఫ్సర్ బండరాయితో సాబిల్ తలపై కొట్టిచంపాడు. అనంతరం అఫ్సర్, సంతోశ్ అక్కడి నుంచి పారిపోయారు. కాగా, మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి.. అఫ్సర్, సంతోశ్‌లను అదుపులోకి తీసుకున్నారు.

## బీజేపీ నాయకురాలు మాధవీ లత అరెస్ట్..




**హైదరాబాద్ -నవభూమి:** గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగి తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు మాధవీ లత. నాటి నుంచి ఇప్పటి వరకు నిత్యం ఏదో రకంగా వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఈక్రమంలో తాజాగా హైదరాబాద్ పోలీసులు మాధవీ లతను అరెస్ట్ చేశారు. కుండపోత వానలో నిరసన చేస్తున్న ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరి ఇంతకు మాధవీ లతను ఎందుకు అరెస్ట్ చేశారు.. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆమె నిరసన చేయడానికి గల కారణాలు ఏంటి అంటే.. బీజేపీ నాయకురాలు మాధవీ లతను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఎమ్మెల్యే కాలనీలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కూల్చేసిందని ఆరోపిస్తూ.. మాధవీ లత రోడ్డుపై బైఠాయించారు. ఆమెతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. అసలేం జరిగిందంటే.. బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలో.. ప్రభుత్వ స్థలంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అధికారులు కూల్చేశారని ఆరోపిస్తూ.. ఆ కాలనీవాసులు గురువారం సాయంత్రం ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మాధవీ లత.. వారికి మద్దతు తెలపడం కోసం బీజేపీ కార్యకర్తలతో కలిసి అక్కడకు చేరుకున్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ఆమె కూడా ఘటనా స్థలంలో బైఠాయించారు. ఈ సందర్భంగా మాధవీ లత మాట్లాడుతూ.. పదేళ్లుగా కాలనీ వాసులు.. ఇక్కడ అమ్మవారిని పూజిస్తున్నారని తెలిపారు. అలానే ప్రతి ఏటా ఆషాడమాసంలో బోనం కూడా సమర్పించేవారని.. ఈ ఏడాది బోనాల సందర్భంగా కూడా బోనాలు సమర్పించారని తెలిపారు. అలాంటి ఆలయాన్ని.. ప్రభుత్వ భూమి అని చెప్పి.. అధికారులు ఆలయాన్ని తొలగించడం సరికాదన్నారు మాధవీ లత. ఆలయంలోని విగ్రహాన్ని తరలించిన తహసీల్దార్.. వెంటనే సంఘటనా స్థలానికి రావాలని ఆమె డిమాండ్ చేశారు. ఓవైపు వర్షం కురుస్తున్నా సరే.. కాలనీ వాసులు, మాధవీ లత.. వానలో తడుస్తూనే నిరసన తెలిపారు. సుమారు నాలుగు గంటల పాటు వారు రోడ్డు మీదనే బైఠాయంచారు. దీంతో విషయం కాస్త పోలీసులకు తెలియడంతో.. బంజారాహిల్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మాధవీ లతను బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మాధవీ లత మాట్లాడుతూ.. 'బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ రోడ్ నెం.12 వద్ద శతాబ్దాల నాటి అమ్మవారి దేవాలయాన్ని కూల్చివేయడానికి చేసిన ప్రయత్నం నా మనసును కలచివేస్తోంది. వర్షంలో తడిసిన భక్తులు.. కన్నీళ్లతో అమ్మవారిని రక్షించమంటూ వేడుకుంటున్నారు. పోలీసులు నన్ను గుడిలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఒక సనాతన మహిళగా .. అమ్మవారిని బయటకు లాగి, ఆమె ఆలయాన్ని కూల్చివేయడాన్ని చూశాం. ఇది దారుణం, ఇది అధర్మం. ఇది కేవలం భూమి కాదు.. ఇది మన భక్తి, మన మాతృరూపం, మన ధర్మం. ఈ దౌర్జన్యాన్ని బహిరంగంగా ఖండిస్తున్నాను' అని చెప్పుకొచ్చారు. మాధవీ లత అరెస్ట్ సంచలనంగా మారింది.

## రెజ్లింగ్ లెజెండ్ 'హల్క్ హొగన్' మృతి... షాకింగ్ రీజన్!



**ఫ్లోరిడా-నవభూమి:** అమెరికన్ రెజ్లర్, రెజ్లింగ్ లెజెండ్ హల్క్ హొగన్ మృతి చెందారు. ఫ్లోరిడాలోని ఆయన నివాసంలో మరణించారు. 71ఏళ్ల హొగన్ తీవ్ర అస్వస్థతకు గురైన సమాచారం అందిన వెంటనే వైద్య బృందాలు క్లియర్ వాటర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నాయి. అనంతరం.. అంబులెన్సులో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధరించారు. అవును... రెజ్లింగ్ లెజెండ్ హల్క్ హొగన్ మృతి చెందారు. ఆయన మరణానికి కార్ణం గుండెపోటు అని వైద్యులు ధృవీకరించారు. దీంతో ఆయన అభిమానులు ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. ఈ సందర్భంగా... డబ్ల్యూ.డబ్ల్యూ.ఈ సోషల్ మీడియా వేదికగా హల్క్ హొగన్ మరణాన్ని ధృవీకరించింది. రెజ్లర్ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తన సంతాపాన్ని తెలియజేసింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ జీన్ బొలియా. అమెరికాలోని జార్జియాలో 1953 ఆగస్టు 11న జన్మించిన ఆయన.. అంతర్జాతీయ రెజ్లర్ గా ఎదగడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఆ ఆటకు ఎంతో ప్రాచుర్యం కల్పించారని చెప్పొచ్చు. 1980, 90లలో ప్రముఖ స్టార్ లలో ఒకరిగా నిలిచిన ఆయన.. తనదైన ఆహార్యంతో ఉర్రూతలూగించారు. వాస్తవానికి హొగన్ తొలి రెజ్లింగ్ రోజులు 1970ల చివరలో ప్రారంభమయ్యాయి కానీ.. 1983లో విన్స్ మెక్ మహాన్ వరల్డ్ రెజ్లింగ్ ఫెడరేషన్ లో చేరిన తర్వాత అతని కెరీర్ ఒక గొప్ప మలుపు తీసుకుంది. హొగన్ వీరోచిత వ్యక్తిత్వం, దేశభక్తి ప్రోమోలు, ఫిట్ నెస్ కారణంగా అతని ప్రజాదరణ పెరిగింది. ఈ క్రమంలో... తన కెరీర్ లో ఎన్నో ప్రపంచ ఛాంపియన్ షిప్ లను కైవసం చేసుకున్నారు. అనంతరం.. 1984లో మాడిసన్ స్క్వేర్ గార్డెన్ లో 'ది ఐరన్ షేక్'ను ఓడించడం ద్వారా హొగన్ తన మొదటి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఛాంపియన్ షిప్ ను గెలుచుకున్నాడు. ఈ విజయం "హల్క్ మానియా" ప్రారంభానికి నాంది పలికిందని చెప్పొచ్చు. ఆ సమయంలో... రెజ్లింగ్ ల్యాండ్ స్కేప్ ను హొగన్ శాసించాడు. అతని మ్యాచ్ లు ప్రధాన ఈవెంట్ లుగా మారాయి. ఇక... గత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతు ప్రకటించిన హొగన్.. ప్రచారంలోనూ పాల్గొన్నారు. ఈ క్రమంలో... ఓ ప్రచార కార్యక్రమంలో షర్ట్ తీసి, టీషర్ట్ చించుకుంటూ ఉద్రేకంగా ప్రసంగించడం అక్కడున్న వారందర్నీ ఆకర్షించింది. ఆయన ప్రసంగం తర్వాత ఇతర సభ్యులతో పాటు ట్రంప్ కూడా నిల్చొని చప్పట్లతో హొగన్ ను అభినందించారు. కాగా... కొన్ని వారాల క్రితం హొగన్ కోమాలో ఉన్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే... ఆ వార్తలను ఆయన సతీమణి స్కై డైలీ (45) ఖండించారు. ఈ సందర్భంగా... ఆయనకు ఇటీవల శస్త్రచికిత్స జరిగిందని, దాని నుంచి కోలుకుంటున్నారని, ఆయన గుండె చాలా దృఢమైనదంటూ అభిమానులను ఉద్దేశించి ఆమె ప్రకటించారు.

# ఖమ్మంలో వేంకటేశ్వరస్వామి ఆలయం



**ఖమ్మం -నవభూమి:** కలియుగ దైవం తిరుమల శ్రీవారికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశ, విదేశాల్లో పెద్ద సంఖ్యలో భక్తులున్నారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకుంటారు. ఇక తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఖమ్మం వాసులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జిల్లాలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జిల్లాలోని ఆ ప్రాంతంలో 10 ఎకరాల స్థలంలో ఆలయాన్ని నిర్మించేందుకు టీటీడీ ఆమోదం తెలిపింది. ఆ ఖమ్మంలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన ప్రతిపాదనకు టీటీడీ ఆమోదం తెలిపింది. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాల్సిందిగా తుమ్మల చేసిన ప్రతిపాదనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆమోదం తెలిపారు. ఈక్రమంలో ఆలయ నిర్మాణం గురించి చర్చించడానికి టీటీడీ బృందం గురువారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయంలో తుమ్మలతో భేటీ అయ్యింది. పలు అంశాలపై వారు చర్చించారు. అనంతరం టీటీడీ స్థపతి మరి కొందరితో కలిసి రఘునాథపాలెం మండల కేంద్రం, నగరంలోని అల్లీపురంలో ఉన్న కొన్ని స్థలాలను పరిశీలించారు. ధంసలాపురం, రఘునాథపాలెం మండల నరసింహులగుట్టలోని రెండు వేర్వేరు సర్వే నంబర్లలో ఉన్న పదెకరాల స్థలాలను పరిశీలించారు. త్వరలోనే ఆలయ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా శ్రీభద్రాద్రి సీతారామ చంద్రస్వామి ఆశీస్సులతో.. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం పాటు పడుతున్నాను అని చెప్పుకొచ్చారు. జిల్లాలో నిర్మాణం చేపడుతున్న సీతారామా ప్రాజెక్ట్, భక్తరామదాసు, మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్, ఎన్టీఆర్ వరద కాల్వతో జిల్లాలోని లక్షల ఎకరాల భూములు సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. అలానే జాతీయ రహదారులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం సిటీలో ఐకానిక్‌గా.. భవిష్యత్తు తరాలకు గుర్తుండేలా టీటీడీ ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి)ద్వారా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 3,615 ఆలయాల నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈకార్యక్రమంలో భాగంగా పలు నగరాల్లో వేంకటేశ్వరస్వామి వారి ఆలయాల నిర్మాణం జరుగుతుంది. శ్రీవాణి ట్రస్టు నిధులతో వెనకబడిన వర్గాలు వారు ఉండే కాలనీలు, కొండ ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాల్లో ఆలయాలు నిర్మించారు. అలానే ఆయా ఆలయాలకు శ్రీవాణి ట్రస్ట్ నుంచి ప్రతి నెలా ధూపదీప నైవేద్యాల కోసం రూ.5 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగానే ఖమ్మంలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనున్నారు.

## దేవుడికి కానుకగా వెండి రివాల్వర్?, బుల్లెట్ సమర్పించిన భక్తుడు-



**రాజస్థాన్-నవభూమి:** దేవుళ్లకు బంగారు కిరీటాలు, ఆభరణాలు, డబ్బులు, విలువైన వస్తువులు కానుకగా సమర్పించడం మామూలే. కానీ ఓ భక్తుడు మాత్రం కాస్త కొత్తగా ఆలోచించాడు. భగవంతుడికి ఏకంగా వెండి రివాల్వర్?, బుల్లెట్? కానుకగా సమర్పించాడు. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ ఇది ఎక్కడ జరిగిందంటే రాజస్థాన్, చిత్తోడ్‌గఢ్ జిల్లాలో ప్రసిద్ధ శ్రీ సన్వాలియా సేఠ్? ఆలయం ఉంది. ఇక్కడ శ్రీకృష్ణుడు ప్రధాన దైవం. ఈ ఆలయంలో ఏమైనా కోరుకుంటే, ఆ కోరికలు కచ్చితంగా నెలవేరుతాయని భక్తుల నమ్మకం. ఇలా కోరికలు నెరవేరిన వారు ఈ ఆలయంలో తమ శక్తికొలది కానుకల సమర్పిస్తూ ఉంటారు. అయితే తాజాగా ఓ అజ్ఞాత భక్తుడు దేవునికి వెండి రివాల్వర్, బులెట్ కానుకగా సమర్పించాడు. దీనితో ఇది స్థానికంగా హాట్ టాపిక్ అయ్యింది. దేవునికి ఒక ఆయుధాన్ని సమర్పించడం ఇదే మొదటిసారిని ఆలయ అర్చకులు చెబుతున్నారు.

**వెండి వెల్లుల్లి కూడా:** 'అజ్ఞాత భక్తుడు ఇచ్చిన వెండి రివాల్వర్ దాదాపు 300 గ్రాములు, బుల్లెట్ దాదాపు 190 గ్రాములు ఉంది. వీటిని చాలా చక్కగా తయారు చేశారు. అంతేకాదు సదరు భక్తుడు రెండు వెండి వెల్లుల్లి రెబ్బలను కూడా సమర్పించాడు' అని ఆలయ ఛైర్మన్ జానకీ దాస్ అలియాస్ హజారీ దాస్ వైష్ణవ్? చెప్పారు.

ఇదే ఫస్ట్ టైమ్: 'ఇప్పటి వరకు దేవునికి కానుక ఇచ్చిన వెండి విమానం, ట్రాక్టర్, చేతి సంకెళ్లు వంటి అనేక ప్రత్యేక వస్తువులను చూశాను. కానీ ఒక ఆయుధాన్ని దేవునికి సమర్పించడం ఇదే మొదటిసారి. దీంతో రెండు వెండి వెల్లుల్లి రెబ్బలు కూడా ఇచ్చాడు. దీనిని బట్టి అతను వ్యాపారవేత్తగానీ, రైతు గానీ అయ్యుండవచ్చని భావిస్తున్నా' అని ఆలయ పూజారి ఒకరు చెప్పారు. ఎందుకంటే గతేడాది రాజస్థాన్‌లో వెల్లుల్లి ధర భారీగా పెరిగింది. బహుశా ఒక రైతు వెల్లుల్లి పండించి, భారీ లాభాలు ఆర్జించి ఉండవచ్చు. అందుకే ఆయన స్వామివారికి వెండి ఆయుధం సమర్పించి ఉండవచ్చని స్థానికులు ఊహిస్తున్నారు.

## చంద్రబాబు కేబినెట్‌లోకి స్పీకర్ అయ్యన్న పాత్రుడు..?



**అమరావతి-నవభూమి:** ఏపీలో త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. వచ్చే నెల అంటే ఆగస్టులోనే ఈ మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని తేదీతో సహా ప్రచారంలో ఉంది. అయితే ఈ వార్తలను టీడీపీ ఖండించింది. అలాంటి ఆలోచనే లేదని కూడా తన అధికారిక ఫ్యాక్ట్ చెక్ ఎక్స్ హ్యాండిల్‌లో స్పష్టం చేసింది. ఈ స్పష్టత ఇచ్చినప్పటికీ కూడా ఇంకా మంత్రి వర్గ విస్తరణ వార్తలకు మాత్రం బ్రేక్ పడలేదు. టీడీపీ ముఖ్యనేతలు మాత్రం మంత్రి వర్గ విస్తరణ ఉందని తమ సన్నిహితుల దగ్గర చెబుతున్నా రట. ఇందులో భాగంగానే కొందరు నేతలు కూడా కేబినెట్‌లో చోటు కోసం తమ ప్రయ త్నాలు సాగిస్తున్నారు. అయితే సీఎం చంద్ర బాబు మనసులో మాత్రం ఈ సారి సీనియర్లకు చోటివ్వాలనే ఆలోచన ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి వర్గ విస్తరణ జరిగితే చంద్రబాబు సీనియర్లకు చోటు ఇవ్వాలని భావిస్తున్నారు. చంద్రబాబు కేబినెట్‌లో ముగ్గురు నుంచి ఆరుగురిపై వేటు పడే అవకాశం ఉన్నందున... ఇప్పటికే పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నందున సీనియర్లు తమకు ఈ బెర్తు దక్కుతుందనే ఆశతో ఉన్నారు. ఆ మేరకు ప్రయత్నాలు కూడా ప్రారంభించారు. అయితే వీరెనెవరినీ కాదని చంద్రబాబు ఎవరైతే జగన్‌కు సరైన కౌంటర్ ఇస్తారో... పార్టీకి వీరవిధేయుడిగా ఉంటారో అలాంటి సీనియర్‌కు అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మదికి ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేరు తట్టిందని పార్టీలోని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రస్తుతం ఉన్న మంత్రులెవరూ జగన్‌ను కార్నర్ చేయలేకపోతున్నారనే ఫీలింగ్ పార్టీ అధిష్టానంలో ఉందట. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అయ్యనపాత్రుడిని అప్పటి వైసీపీ సర్కార్ ఇబ్బందులు పెట్టినప్పటికీ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని జగన్ ప్రభుత్వంపై అయ్యన్న పాత్రుడు విరుచుకుపడిన తీరు నాడు రెండు తెలుగు రాష్ట్రాలు చూశాయి. అప్పట్లో అయ్యన్న పాత్రుడి పేరు మారుమోగిపోయింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అయ్యన్న పాత్రుడికి మంత్రి పదవి తప్పకుండా వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా ఆయనకు స్పీకర్ పదవి ఇస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మాటలతో తూటాలు పేల్చే అయ్యన్న పాత్రుడి నోరును కట్టేసినట్టయ్యింది.

ఉదాహరణకు జగన్ కార్ టైర్ కింద పడి ఒక వ్యక్తి చనిపోయిన కూడా మంత్రులు ఎవ్వరూ కూడా అనుకున్న విధంగా స్పందించలేదు, అదే అయ్యన్న రాజ్యాంగబద్ధ పదవిలో వున్నారు కాబట్టి సరిపోయింది లేకపోతే తన గొంతుని గట్టిగా వినిపించేవాడు అని కార్యకర్తలు అందరి నుంచి వచ్చే సమాధానం. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉత్తరాంధ్ర నేత అవసరం చంద్రబాబుకు తప్పనిసరైందని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఒకవేళ మంత్రివర్గ విస్తరణ ఉంటే అయ్యన్న పాత్రుడిని కేబినెట్‌లోకి చంద్రబాబు తీసుకుంటారనే వార్త టీడీపీ పొలిటికల్ సర్కిల్స్‌లో షికారు చేస్తోంది.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టు ఝలక్

(1వపేజీ తరువాయి)కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిన్న సవాలు చేస్తు ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్ పై ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు.. స్టే కు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. ఇలా ఉండగా, ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం %ూ×ు% ఏర్పాటు చేసింది. దీంతో %ూ×ు% అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అనంతబాబుకు సహకరించిన వారిపై %ూ×ు% ఫోకస్ పెట్టింది. 90 రోజుల్లో విచారణ పూర్తి చేసే యోచనలో ఉంది. డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు నిందితుడుగా ఉన్నారు.

## అప్రమత్తం

(1వపేజీ తరువాయి)నేమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణకు మే 10న పాక్ ప్రతిపాదన చేయడంతో భారత్ అంగీకరించింది.

# హెచ్‌సీఏలో మరో స్కామ్

(1వపేజీ తరువాయి)ఆరోపణలు వస్తున్నాయి. దీంతో హెచ్‌సీఏ కార్యకలాపాల పర్యవేక్షణకు జస్టిస్ నవీన్‌రావు హైకోర్టు నియమించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాల కేసు మళ్లీ వేడెక్కుతోంది. మల్కాజ్‌గిరి కోర్టు తాజాగా ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ట్రెజరర్‌గా ఉన్న శ్రీనివాస్, సెక్రటరీ రాజేంద్ర యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవితలు ప్రధాన నిందితులుగా ఉన్నారు. వారిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ కొనసాగుతుండగా, ఈ ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం దాఖలైన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ఇక మరోవైపు, ఈ కేసులో కీలక వ్యక్తిగా ఉన్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావును మళ్లీ కస్టడీకి ఇవ్వాలన్న సీఐడీ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. సునీల్‌తో కలిసి ఆయన పై ఉన్న ఆరోపణల పిటిషన్లపై వాదనలు సోమవారం జరగనున్నాయని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేసు మరింత రాజకీయ మలుపులు తిరగవచ్చన్న భావన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, హెచ్‌సీఏలో మరో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. అందిన సమాచారం మేరకు, సమ్మర్ క్రికెట్ క్యాంప్‌ల పేరిట ఏకంగా రూ.4 కోట్లకు పైగా నిధులను అక్రమంగా వాడినట్టు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ సమ్మర్ క్యాంప్‌ల్లో పాల్గొన్నవారిని 100 మందికి ఒక క్యాంప్‌గా చూపించారు. మొత్తం 2,500 మందికి పైగా కోచింగ్ ఇచ్చినట్టు తప్పుడు లెక్కలు చూపించి బడ్జెట్ మంజూరు చేసుకున్నట్టు తెలుస్తోంది. క్రికెట్ అభివృద్ధికి కట్టుబడి ఉండాల్సిన సంఘం అధికారం దుర్వినియోగానికి పాల్పడినట్టు వచ్చిన ఆరోపణలు తీవ్ర స్థాయిలో దుమారం రేపుతున్నాయి. నిధుల వాడకంపై పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు క్లబ్‌లకు ప్రాధాన్యత, ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యం వంటి అంశాలు గతంలోనూ హెచ్‌సీఏపై ఆరోపణలకు దారి తీశాయి. తాజా ఘటనల నేపథ్యంలో ఈ సంఘంపై సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉద్భవించింది. ఈ కేసు విచారణను పర్యవేక్షించేందుకు హైకోర్టు జస్టిస్ నవీన్‌రావును ప్రత్యేక పర్యవేక్షకుడిగా నియమించింది. ఆయన నేతృత్వంలో జోక్యం లేకుండా విచారణ జరగనుంది.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో షాక్..

(1వపేజీ తరువాయి)సింది. ఈక్రమంలో ఇరువైపుల వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు.. తాజాగా ఆమె దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ని కొట్టేసింది. గాలి జనార్దన్ రెడ్డి ఓబుళాపురం మైనింగ్ పేరుతో దోపిడికి పాల్పడిన సమయంలో.. అప్పటి ప్రభుత్వంలో.. మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో శ్రీలక్ష్మి చేతుల మీదుగా అనేక అక్రమాలు జరిగాయని.. లీజుల్లో అవకతవకలు నుంచి.. అర్హత లేకపోయినా గాలి జనార్ధన్ రెడ్డి కంపెనీలకు లీజులు కట్టబెట్టడం వరకూ చాలా అంశాల్లో శ్రీలక్ష్మి పాత్ర ఉందని సీబీఐ కేసులు పెట్టింది. ఇందుకు గాను శ్రీలక్ష్మి.. గాలి జనార్ధన్ రెడ్డి నుంచి ఆర్థికంగా లాభం పొందారని ఆరోపణలు వచ్చాయి.

కానీ శ్రీలక్ష్మి మాత్రం ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని.. గతంలో సీబీఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే సీబీఐ కోర్టు ఈ పిటిషన్‌ని కొట్టేసింది. దీంతో శ్రీలక్ష్మి అదే పిటిషన్‌ను హైకోర్టులో దాఖలు చేశారు. 2022లో ఆమెను కేసు నుంచి డిశ్చార్డ్ చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో ఈ కేసులో హైకోర్టు తాము చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోకుండా.. శ్రీలక్ష్మిని డిశ్చార్జ్ చేశారని ఆరోపిస్తూ.. సీబీఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మళ్లీ హైకోర్టులోనే విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణ హైకోర్టు ఈ డిశ్చార్జ్ పిటిషన్‌ని విచారించి.. దాన్ని డిస్మిస్ చేసింది. తాజా తీర్పు అనంతరం.. సీబీఐ ఈ కేసులో ఆమె పాత్రపై విచారణ జరపనుంది. ఈ విచారణలో ఆమె దోషిగా తేలితే జైలుకు వెళ్లాల్సి వస్తుందంటున్నారు.

## రాజ్యసభలో కమల్ హాసన్

(1వపేజీ తరువాయి)ఒప్పుకోలేదు. దీంతో అతన్ని అడ్డు తొలగించాలని అప్సర్ భావించాడు. ఈ క్రమంలో మాట్లాడుకుందాం రమ్మని సాబిల్‌ను ముగ్దూంపూర్‌కు పిలిపించాడు. ఆ తర్వాత తన స్నేహితుడు సారోల్ల సంతోశ్ (39)తో కలిసి సాబిల్‌ను కారులో ఎక్కించుకుని గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. అక్కడ అప్సర్, సాబిల్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో కోపోద్రేక్తుడైన అప్సర్ బండరాయితో సాబిల్ తలపై కొట్టిచంపాడు. అనంతరం అప్సర్, సంతోశ్ అక్కడి నుంచి పారిపోయారు. కాగా, మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి.. అప్సర్, సంతోశ్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఆపలేదు. ముఖ్యంగా 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎమ్ఎన్ఎమ్ పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఇలా ఆయన్ను రాజ్యసభకు నామినేట్ చేయగా.. అప్పర్ హౌస్‌లో ప్రవేశించారు. అయితే తాజాగా నేడు 69 ఏళ్ల వయసు కల్గిన కమల్ హాసన్... ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాతృ భాష అయిన తమిళంలోనే ఆయన ప్రమాణ స్వీకారం చేయగా.. అంతా తెగ సంబుర పడిపోతున్నారు. ముఖ్యంగా ప్రమాణ స్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాను ప్రలజకు ఎన్నెన్నో సేవలు చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు తనకు అధికారం వచ్చింది కాబట్టి.. దాన్ని ప్రజల కోసమే వినియోగిస్తామని.. వీలైనంత వరకు తాను చేయాలనకున్న పనులన్నీ చేసేస్తానని చెప్పారు. నిజాయితీగా ఉంటూ.. దేశం కోసం కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## పేదరికంపై పోరు

(1వపేజీ తరువాయి)చారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్..

(1వపేజీ తరువాయి)తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్ర అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా రాష్ట్రంలో విమానాశ్రయాలు పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో వరంగల్‌లో విమానాశ్రయానికి.. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిధులు కేటాయించేందుకు అంగీకరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో తెలంగాణలో మరో విమానాశ్రయం ఏర్పాటుకు ఎయిర్‌ఫోర్స్ ఆమోదం తెలిపింది. అలానే వరంగల్ మామునూరు విమానాశ్రయానికి 205 కోట్ల రూపాయలు అవసరం అవుతాయంటూ అధికారులు ఇచ్చిన నివేదికకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ నిధులు విడుదల కానున్నాయి. మరి ఇంతకు తెలంగాణలో మరో కొత్త విమానాశ్రయం ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నారంటే. తెలంగాణకి మరో కొత్త ఎయిర్‌పోర్ట్ రాబోతుంది. ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ఎయిర్‌ఫోర్స్ గ్రీన్స్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. ఇక ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 1500 ఎకరాలను సేకరించనున్నారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయాన్ని.. రాష్ట్రం, ఎయిర్‌ఫోర్స్ సంస్థలు వినియోగించుకుంటాయి.

ఇక ఈ ఎయిర్‌పోర్ట్ కోసం 1500 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు. అయితే మొత్తం భూసేకరణ ఒకేసారి చేయకుండా.. ముందుగా మొదటి దశలో 900 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగిలిన భూమిని తర్వాత సేకరించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ కార్గో సేవలు, భవిష్యత్‌లో రన్‌వే విస్తరణ, హొటల్, ప్రయాణికులకు అత్యవసర సేవలు అందించేలా ఆస్పత్రిని నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేస్తుంది.

## దక్షిణాసియాలో మరో యుద్ధం

(1వపేజీ తరువాయి)అనుగుణంగా స్పందించాయి. గత దశాబ్దంలో జరిగిన అత్యంత తీవ్రమైన సరిహద్దు ఘర్షణల కారణంగా నాలుగు సరిహద్దు ప్రావిన్స్‌ల నుంచి 100,000 మందికి పైగా ప్రజలను దాదాపు 300 తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలకు తరలించారు. థాయ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ ఘర్షణలలో మరణాల సంఖ్య 14కు చేరింది. వీరిలో 13 మంది పౌరులు, ఒక సైనికుడు ఉన్నారు. ఈ సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నేడు అత్యవసర సమావేశాన్ని నిర్వహించనుంది. తక్షణమే కాల్పుల విరమణకు ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి.

థాయ్ భూభాగంపై కంబోడియా రాకెట్లు, ఆర్టిలరీని ప్రయోగించగా.. థాయ్‌లాండ్ ఎఫ్-16 ఫైటర్ జెట్లను ఉపయోగించి సరిహద్దు ఆవల సైనిక లక్ష్యాలపై దాడులకు దిగింది. ఐదుగురు థాయ్ సైనికులు ల్యాండ్‌మైన్ పేలుడులో గాయపడటంతో కంబోడియా రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించింది.



## మాజీ ఉపరాష్ట్రపతికి టైప్ 8 బంగళా కేటాయించిన కేంద్రం..

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న సీనియర్ నేత జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే టైప్-8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నివాస భవనాల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వ నియమాలపై అనేక మందిలో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఇందుకు సంబంధించిన రూల్స్ ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను టైప్ 8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీస్) రూల్స్-1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు ఉండేందుకు అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్-8 భవనం కేటాయించే అవకాశం

## ఈఎంఐ ఉచ్చులో మధ్యతరగతి

పని చేయు చేతులు, కలలు కనే కళ్ళు, పొదుపు చేసే ఆలోచనలు ఇవన్నీ కలిపే వర్గం "మధ్యతరగతి". భారతదేశ ఆర్థిక నిర్మాణంలో ఇది ఆధార స్తంభం. కానీ, ఈ మధ్యతరగతి కుటుంబం తన అవసరాలకంటే ఎక్కువ కలల్ని కనడం మొదలుపెట్టిన నాటి నుంచీ, వాటిని తీరుస్తూ తన సంపాదనను కాకుండా తన భవిష్యత్తునే దానం చేయడం మొదలైంది. ఈ ధోరణికి పెనుప్రతీకగా మారింది ఈఎంఐ. ఈ మూడు అక్షరాలు ఇప్పుడు మధ్యతరగతి వ్యక్తికి దారి చూపించే దీపం కాదుబీ అది ఎప్పటికీ జాడలు పడని ఆర్థిక చీకటి గదిలోకి నెట్టే గుంతగా మారిపోయింది. మొదటిసారిగా టీవీ కొనాలన్నా, ఫ్రిడ్జ్, మోటార్ సైకిల్ వంటి వసతుల కోసం చక్రం ప్రారంభమైనా ఇప్పుడు ఫోన్, ల్యాప్‌టాప్, ఏసీ, పెళ్లిళ్లు, ప్రయాణాలు ఇలా ఏది చూసినా ఈఎంఐ ద్వారానే కొనుగోళ్ల శృంఖల. కానీ ఈ వినియోగపు సరళి ఆర్థిక వికాసాన్ని సూచించదా? ఆవశ్యకతలకు సౌలభ్యం కల్పించడమేనా? లేక అవసరాల పేరుతో ఆకాంక్షలకు అద్దం పట్టిన ఖర్చు జీవితాన్ని తలకిందులుగా మార్చేస్తోందా? ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు తపస్ చక్రవర్తి "సంపాదించు - అప్పు తీసుకో - తిరిగి చెల్లించు - నో పొదుపు" అనే చక్రాన్ని "ఈఎంఐ ట్రాప్ సైకిల్"గా పేర్కొంటారు. ఈ ట్రాప్‌లో చిక్కుకున్న వ్యక్తి తన జీవితాన్నే వడ్డీకి పెట్టినవాడిగా మారిపోతాడు. ఒక ఫోన్ కోసం రూ.2,000 చెల్లించు, ల్యాప్‌టాప్‌కు రూ.3,000, బైకు కోసం రూ.4,000, క్రెడిట్ కార్డుకి రూ.6,500 %-% ఈ తక్కువ మొత్తాలే కలిపితే నెలవారీ ఆదాయం కరిగిపోతుంది. ఇంకా పోయిన పదిహేను సంవత్సరాల్లో "బయ్ నౌ, పే లేటర్" అనే సైకాలజీ వ్యక్తిని అప్పు తీసుకోవడంలో అపరాధబద్ధతను మర్చిపోనిచ్చింది. ఒకప్పుడు అప్పు అనేది కష్టంలో తీసుకునేది. ఇప్పుడు అది జీవనవిధానం. డేటాలో దాగిన ప్రమాద సంకేతాలు

గృహ రుణాలు భారతదేశ జీడీపీలో 42 శాతానికి పెరిగాయి. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ స్కీములు కలిపితే మరో 32 శాతం. అంటే, మన జీడీపీలో సగానికి పైగా భాగం అప్పుపైనే ఆధారపడుతోంది. ఇది ఆర్థిక స్థిరత్వానికి గొప్ప సూచీ కాదు. ఇది అధిక వినియోగానికి, తక్కువ పెట్టుబడికి, దీర్ఘకాలిక సంక్షోభానికి సంకేతం. ప్రతీ ఐదుగురిలో ముగ్గురు ప్రస్తుతం మూడు కంటే ఎక్కువ రుణాల భారాన్ని మోస్తున్నారు. ముఖ్యంగా యువత ం వేతనం వచ్చిన రోజునే దాని అర్థం పోతుంది. అపరిమిత విభ్రమం, అప్పుతో నిండిన జీవితం, ఆర్థిక భద్రత లేకుండా సాగిపోతున్న కాలం ఈమధ్య తరగతి జీవితం ఇదే. ఈఎంఐ వ్యవస్థను మరింత ప్రమాదకరంగా మార్చిన అంశం సామాజిక ఒత్తిడి. ఓ మంచి ఫోన్ వాడకపోతే, బ్రాండెడ్ డ్రస్సులు లేకపోతే, కార్ కొనకపోతే వ్యక్తిని తక్కువగానే చూడాలని మన సమాజపు అభిప్రాయం. తల్లిదండ్రులు పిల్లల్ని ప్రెజెంటేషన్‌లో పోటీ చేయాలి, స్కూల్‌కు బట్టలు మెరిసిపోవాలి, పండగంటే కొత్త వస్త్రాలు ఇవన్నీ చూపే గొప్పతనానికి కాదుబీ ఎవరితోనూ తక్కువ అనిపించుకోకూడదనే భయానికి సంకేతాలు. ఈ బాధ్యతాయుత వినియోగాన్ని మనమేం మరిచిపోయాం. ఫలితంగా ఈఎంఐలు మన వ్యక్తిత్వాన్ని కొనుగోలు చేస్తున్నాయి. కనుక, స్వేచ్ఛగా బ్రతకడం అంటే సంపాదన పెంచుకోవడం కాదు. రుణాల బరువు లేకుండా బ్రతకడమే. ఆర్థిక ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. నెల ప్రారంభం నుంచి బకాయిలను తేల్చుకోవడమే లక్ష్యమైతే, జీవితంలో ఆనందం, ప్రశాంతత లేనట్లే. అనుకోకుండా వచ్చే వైద్య అవసరం, ఉద్యోగ నష్టం, ఫ్యామిలీ ఘటనలు ఇవన్నీ అప్పు ఊబిలో ఉన్న వారిని అణచివేస్తాయి. అనేక సర్వేలు చూపినవే భారతదేశంలో ఉద్యోగుల ఉత్పాదకత తగ్గడానికి ప్రధాన కారణాల్లో ఒకటి ఆర్థిక ఒత్తిడి. ఈఎంఐలతో జీవించడమే పరిపాటయితే, పొదుపుకు చోటు లేదు. పొదుపు లేనిది ఆర్థిక భద్రత లేదు. భద్రత లేనిది భవిష్యత్తు లేదు. మన సాంప్రదాయాలలో "తగ్గించు దాచు వెచ్చించు" అనే జీవన పద్ధతి ఉండేది. ఇప్పుడు "తీసుకో కొను చెల్లించు" అనే మారింది. అనుకున్న ఒక్క ముప్పు వచ్చినా, అది కుటుంబాన్ని ధమాల్ చేయగలదు. తక్షణ అవసరాలకు 'ఎమర్జెన్సీ ఫండ్' లేకపోవడం వల్లే లక్షలాది మంది ప్రజలు రుణాల్లో మునిగిపోతున్నారు. దీనిపై తపస్ చక్రవర్తి హెచ్చరించడంలో తగిన నిజం ఉంది. పరిష్కార మార్గాలు: స్వేచ్ఛతో బ్రతకడం కోసం

ఈఎంఐ ఉచ్చు నుంచి బయట పడాలంటే కొన్ని మార్గాలను పాటించాల్సిందే: ఆదాయాన్ని అంచనా వేసుకొని ఖర్చు చేయాలి మొత్తం ఈఎంఐలు మీ నెల ఆదాయంలో 40%కంటే ఎక్కువైతే... మీరు ప్రమాద జోన్‌లో ఉన్నట్లే. వెంటనే జాగ్రత్త పడాలి. అవసరం కాని వస్తువులపై ఈఎంఐ వద్దు మొబైల్, గాడ్జెట్లు, unnecessary upgradingలు పూర్తిగా ఆపాలి. కనీసం తొలుత ఉపయోగపడే వస్తువులకు మాత్రమే ఈఎంఐ అనుమతించాలి. పెట్టుబడి ప్రారంభించాలి - SIP, RD వంటి లాభదాయక పొదుపు పథకాల్లో నెలకు రూ.500 అయినా పెట్టడం ప్రారంభించాలి. ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటు జీవితంలో ఎప్పుడు అవసరం పడుతుందో చెప్పలేం. కనీసం 3-6 నెలల ఖర్చుకు సరిపడే నిధిని మెల్లగా ఏర్పాటు చేసుకోవాలి. ఆర్థిక అవగాహన పెంచుకోవాలి ఫినాన్షియల్ లిటరసీ పాఠాలు, ప్రాథమికంగా తప్పక తెలుసుకోవాలి. శ్రమతో సంపాదించిన డబ్బును జాగ్రత్తగా వాడడమే నిజమైన విజయం. సామాజిక ఒత్తిడిని ఎదుర్కోవాలి "వారు ఏమనుకుంటారు?" అనే భయం మీద గెలవాలి. జీవితం కళ్లకు మెరిపించే బ్రాండ్లతో కాక, మనసుకు ప్రశాంతతనిచ్చే భద్రతతో నడవాలి. ఈఎంఐలు తాత్కాలికంగా అవసరాలను తీర్చొచ్చినా, అవి భవిష్యత్తును తినేస్తున్న మౌన రాక్షసాలు. మధ్యతరగతి వ్యక్తి జీవితం విజయవంతం కావాలంటే సంపాదన కన్నా ఎక్కువగా, దాన్ని ఎలా వెచ్చించాలో తెలిసినవాడిగా ఉండాలి. సంపద అనేది ఎక్కువగా సంపాదించడం కాదు. అది తక్కువగా ఖర్చు పెట్టడం, సమయానికి పొదుపు చేయడం, అవసరాన్ని అర్థం చేసుకోవడం.


## సొంత గొంతుకను ప్రపంచానికి వినిపించిన సాహిత్య పురోగామి



తెలుగు కవిత్వంలో తూర్పు తీరంలో మాటల పసుపు వేసిన కవులెంతమందో ఉన్నా దక్షిణ తెలంగాణలోనూ కొంతమంది నిశ్శబ్దంగా, అయినా తీవ్రంగా తమ రచనలతో నిలిచినవారు కొందరే. అటువంటి నిష్కలమైన స్వరం డా. అఫ్సర్ మహమ్మద్. ఖమ్మం జిల్లా చింతకాని గ్రామంలో జన్మించిన ఆయన ఒకే సమయంలో జర్నలిస్టుగా, భాషా తత్వవేత్త, కవి, అంతర్జాతీయ పరిశోధకుడిగా విశాలమైన క్షేత్రంలో తన ప్రతిభను చాటారు.

**జన్మభూమి నుంచి జర్నలిజం వరకు**

డా. అఫ్సర్ మహమ్మద్ 1970ల చివరిలో ఖమ్మం జిల్లాలోని చింతకాని గ్రామంలో జన్మించారు. తెలంగాణ మట్టికి అనుబంధంతో పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే భాష, పద్యం పట్ల ఆసక్తిని ప్రదర్శిం చారు. విద్యాభ్యాసంలోనూ ఆయన తెలుగులో పట్టభద్రులై, పీహెచ్డీ సాధించారు. జర్నలిజం రంగంలో అడుగుపెట్టి ప్రముఖ తెలుగు దినపత్రికలైన ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి తెలుగు దినపత్రికల్లో డెస్కు జర్నలిస్టుగా పనిచేశారు. అక్కడ పనిచేసిన అనుభవం ఆయనలో సామాజిక అవగాహనను పెంపొందించడంలో సహాయపడింది.




**కవిత్వంలో రక్తస్పర్శ**

విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఖమ్మంలో ముగ్గురు కవులతో కలిసి రక్త స్పర్శ కవితా సంపుటిని వెలువరించారు. తెలుగు సాహిత్యంలో అఫ్సర్ కవిత్వం ఒక స్పష్టమైన, అయినా సున్నితమైన శైలిలో వెలిగినదిగా గుర్తించాలి. ఆయన తొలి కవితా సంపుటి "రక్తస్పర్శ" తెలుగు కవిత్వాన్ని ప్రజల బాహ్యచర్మాన్ని కప్పే పదంగా మార్చింది. ఇందులోని కవితలు మానవీయ విలువలు, సామాజిక అన్యాయాలపై తీవ్రంగా స్పందించే రీతిలో రాయబడ్డాయి. "రక్తం రాసిన ప్రతినాదమే ఈ పద్యం" అన్నట్టుగా ఆయన కవితలు పాఠకులను హృదయంగా కదిలించాయి. ఈ సంపుటిలో, పల్లెలో పెరిగిన పిల్లల పక్షపాతం, జీవనశైలి, ఆర్థిక అసమానతలు, వలస జీవితం మొదలైన అంశాలు కవిత్వానికి కేంద్రంగా మారాయి. ఆయన పదాల్లో పల్లె శబ్దాలూ ఉన్నాయి, పీడిత హృదయాల పిడి అలలు కూడా ఉన్నాయి.

**సాహిల్ వచ్చాడు- శరణార్థుల స్వరం**

అఫ్సర్ మహమ్మద్ కథల సంపుటి "సాహిల్ వచ్చాడు" ఆయన భావన ప్రపంచాన్ని మరింత విస్తరించిన రచన. ఈ పుస్తకం శరణార్థులు, వలసదారుల జీవితాలను చిత్రిస్తూ అంతర్జాతీయ మానవతా సంక్షోభంపై స్పందించే కవితల సమాహారం. "సాహిల్" అనే చిన్నారి శరణార్థిగా సముద్ర తీరంలో తుడిచిపోయిన శవాన్ని ప్రపంచం చూసింది ఆ దృశ్యాన్ని కేంద్రంగా పెట్టుకుని ఆయన రాసిన కవితలు హృదయ విదారకంగా మారాయి. ఈ సంపుటిలో అనేక కవితలు భయంకరమైన వాస్తవాల్ని సున్నితమైన భావాలతో చిత్రించే ప్రయత్నాలు. ఆయా కవితల్లో నైతిక బాధ్యత, రాజకీయ నిర్లక్ష్యం, ఆధునిక ప్రపంచ అసమానతలపై అసహనం స్పష్టంగా ప్రతిఫలించాయి.

**తెలుగు కవిత్వానికి అమెరికా గళం**

ప్రస్తుతం డా. అఫ్సర్ మహమ్మద్ అమెరికాలోని ఫిలడెల్ఫియాలో తెలుగు అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. ఆయన అక్కడ తెలుగు భాషను, సాహిత్యాన్ని బోధించడమే కాకుండా, తెలుగు మాతృభాష గల అమెరికా జనరేషన్‌కు సంస్కృతిని పరిచయం చేసే మార్గదర్శకుడిగా మారారు. ఇది ఒక భారతీయ కవిగా ప్రపంచంలోని ఇతర భాషాభిమానుల మధ్య తెలుగు పదాలకు అంతర్జాతీయ పునాదులు వేసే ప్రయత్నం.

**విశ్లేషణాత్మక శైలీ - ఆయన ప్రత్యేకత**

అఫ్సర్ కవిత్వం విశ్లేషణాత్మకంగా, కానీ భావోద్వేగంగా ఉంటుంది. ప్రజా జీవితం, సామాజిక అసమానతలు, మతపరమైన సంఘర్షణలు, వలస జీవితపు వెతలు అన్నీ అతుక్కునేలా రచన చేస్తారు. "పదం నన్ను నడిపించేది కాదు, నన్ను చూసి పదమే నడుస్తుంది" అనే భావన ఆయన రచనల వెనుక ఉన్నతతను తెలియజేస్తుంది.

అయన కవిత్వం ఎక్కువగా సమకాలీనతను ఆశ్రయించి, ఒక మానవీయ కోణంలో సాగుతుంది. బలహీనవర్గాల నుంచి ప్రపంచ శరణార్థుల దుస్థితి వరకూ ఆయన పద్యాలలో స్పందన కనిపిస్తుంది. ఇది ఆయనను కేవలం కవి కాదుగా ఒక మానవతావాది కవిగా స్థిరపరుస్తుంది.

**భవిష్యానికి తలంపులు**

డా. అఫ్సర్ మహమ్మద్ జీవితం, కవిత్వం, అధ్యాపక బాధ్యతలన్నీ కలిపి చూస్తే, ఒక విశ్వనాగరిక తెలంగాణ కవి చిత్రమవుతాడు. ఆయన రచనలు భాషా సీమలు దాటి, భావాల ప్రపంచాన్ని ప్రసరిస్తున్నాయి. నేటి యువరచయితలకు, నీ చుట్టూ ఉన్న సమాజాన్ని చూసి స్పందించమని పిలుపునిచ్చే వ్యక్తిగా ఆయన నిలుస్తారు.

డా. అఫ్సర్ మహమ్మద్ కవిత్వం ప్రజల మధ్య నిశ్శబ్దంగా కదిలే శబ్దాల వంటిది. ఖమ్మం జిల్లా చింతకాని నుంచి ఫిలడెల్ఫియా వరకూ సాగిన ఈ పయనం, పదాల తాటిపై సాగిన బతుకుని ప్రతిబింబిస్తుంది. "రక్తస్పర్శ"కవిత్వం, "సాహిల్ వచ్చాడు"కథలు ఇవాళ, కవితాసంపుటి వంటి పుస్తకాలు ఆయనను కేవలం కవిగా కాకుండా, ఒక సామాజిక కర్తగా నిలబెడతాయి. ఆయన పదాలు మట్టివాసనల్ని, మనసు కలవరాల్ని మోస్తూ, మానవత్వాన్ని నిలబెట్టే కవిత్వంగా రూపుదిద్దుకుంటున్నాయి.




**The Festival of Pirs: Popular Islam and Shared Devotion in South India (2013)**

ఇది ఆయన చేసిన పరిశోధనాత్మక రచన. ఇందులో దక్షిణ భారతదేశంలోని ముస్లిం పీరుల పండుగలు, హిందూ-ముస్లిం మత సంఘర్షణల మధ్య ఉన్న సహజ మానవ సంబంధాలపై అధ్యయనం చేశారు.

**Remaking History 1948 Police Action and the Muslims of Hyderabad** : ఈ పుస్తకంలో కథ ఆగస్టు 15, 1947 నుండి ప్రారంభమవుతుంది. భారతదేశం మరియు పాకిస్తాన్ అనే కొత్త జాతీయ రాజ్యాలు భూమి మరియు అధికారం కోసం చర్చలు జరపడానికి సిద్ధమవుతున్నప్పుడు, హైదరాబాద్ సంస్థాన పౌరులు భారత కేంద్ర ప్రభుత్వానికి మరియు స్థానిక పాలకుడు హైదరాబాద్ నిజాంకు మధ్య తీవ్రమైన రాజకీయ సంఘర్షణను ఎదుర్కొన్నారు. ...

### రాయలేని దేదో ....!

*వెళ్లిపోతూ మలుపు దగ్గిర కాసేపు నిలబడి చూడు*
*రాయాలనుకొన్నదేదో నీ చూపు చివర కదిలి పోయింది.*
..
*ఆది యందు మాట ఉండేనో లేక పోయానో*
*ఆది యుందే చివరి మాట స్వప్నిచనీ నన్ను*
..
*దుఖ్ఖాలు పగలబడి నవ్వుల గోళాలు తిరగబడి*
*శోకాలు తగలబడి వొక చల్లని మంచు నిప్పుసేగని నేను.*
..
*అంతకు ముందు మాట ఉండేనో ఉండక పోవునో*
*నిన్న రాత్రి నీ కలకి అంటుకున్న కార్చిచ్చుని నేను*
..
*కాలానికి తెలియదులే,రాలిపడిన క్షణాలు చప్పుడు*
*ఒకే ఒక్కకేక లో కరిగిపోయిన ఇరుదేహాల సర్ప ఘోష.*
..
*చింతల చిగురాకులో, సుఖాల నిప్పు కణికలో*
*దాటి వెళ్ళాక కానీ స్పృహ రాదూ. వొళ్ళే అగ్నిగుండమయినప్పుడు*
..
*వెళ్లి పోతూ మలుపు దగ్గిర కాసేపు నిలబడి చూడు*
*రాయలేనిదేదో వొకటి దగ్ధమయింది. రెప్పల తెల్ల నవ్వు కింద*

*(నేడు సారస్వత్ పరిషత్తులో అవార్డు తీసుకుంటున్న సందర్భంగా వ్యాసం)*

*- సూరజ్*

## ఎరువుల సరఫరా - పాలకుల నిర్లక్ష్యం మట్టికరిపిస్తున్న రైతు ఆశలు



రైతు బతుకే దేశ బతుకు అనే నినాదాలు ప్రతి ఎన్నికల వేళ వినిపించేవే కానీ, వ్యవసాయానికి సంబంధించి ప్రాథమిక అవసరాలైన ఎరువులు, విత్తనాల సరఫరాలో పాలకుల తీరులో ఎంతమాత్రం నిబద్ధత కనిపించడం లేదు. ఏటా ఖరీఫ్ సీజన్ మొదలైతే రైతుల బాధలు పునరావృతమవుతూనే ఉన్నాయి. వర్షం పడగానే, పొలాలు సిద్ధం చేసుకునే రైతన్నకు కావలసిన యూరియా, డీఏపీ వంటి ఎరువుల కోసం తిరుగాడే పరిస్థితి నేటికీ మారలేదు. ఎరువులు లభించని ఒకటే కారణంతో దశాబ్దాలుగా సాగు వాయిదా పడుతుంది. కానీ ఇది మామూలు సరఫరా సమస్య కాదు. ఇది పాలకుల అవ్యవస్థితి, నిర్వాకానికి నిదర్శనం. ఎరువుల సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనుసంధానం లేకపోవడం, నెలవారీ కోటాల సరఫరాలో జాప్యం, మళ్లీ ఆ సరఫరాలో పారదర్శకత లేకపోవడం రైతులకు అత్యంత భారంగా మారింది. రైతులు అవసరమైన సమయంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడి బస్తా కొనలేని దుస్థితి ఏర్పడింది. అదీ మిగిలితే! చాలా చోట్ల ఏదో ఎరువును ఇస్తామని, సరిపోయే ఇతర ఎరువులు కొనాలని షరతులు విధిస్తున్నారు. నకిలీ ఎరువుల మాఫియా కూడా ఈ లోటు పరిస్థితిని అవకాశంగా మార్చుకుంటోంది. దీనికి తోడు మార్కెట్లో అధిక ధరలతో ఎరువులు విక్రయిస్తున్నంత మాత్రాన ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. వాస్తవికంగా చూస్తే, వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి కనీసం 16.7 లక్షల టన్నుల ఎరువుల అవసరం ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి పంపిణీ కలవరం, ఆ సరఫరాలో జాప్యం, రాష్ట్రం వాటిని తీసుకుని పంపిణీ చేయడంలో అసమర్థత అన్నీ కలిసిపోయి వ్యవస్థ మొత్తం ఒక్కసారిగా పతనమవుతోంది. ఈ లోటును బేసరపడే రైతన్న తన జేబు ఖర్చుతో అధిక ధరకు ఎరువులు కొనాల్సిన స్థితికి దిగజారుతున్నాడు. 266 రూపాయల సబ్సిడీ ధర ఉన్న యూరియా బస్తా కోసం రైతులు 300 పైగా చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 2022%-%23 నుంచే ఎరువుల సబ్సిడీలో కోతలు పెట్టడం కూడా ఇప్పుడు ఎరువుల కొరతకు మరో మూలకారణమని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. రైతన్నకు ఎరువులు అందకపోతే మట్టిలోకి దిగి మూడుసార్లు పనులు చేసి వేసిన విత్తనాలే మొలకెత్తకుండా ఉండే ప్రమాదం ఉంది. అంతే కాదు, ఎరువులు తక్కువ వాడితే దిగుబడి తగ్గుతుంది, పెట్టుబడి తిరగదు. రైతు అప్పుల్లో కూరుకుపోతాడు. ఇది స్వల్ప కాలంలో ఎదురయ్యే సమస్య మాత్రమే కాదు. దీర్ఘకాల వ్యవసాయ సామర్థ్యం మీద ప్రభావం చూపే విపత్కర పరిణామం. ఇదే పరిస్థితిని కొందరు వ్యాపారులు దోపిడీకి వాడుకుంటున్నారు. ప్రభుత్వం నియంత్రించాల్సిన ధరలకు పగలు పూటే బ్లాక్ మార్కెట్ సాగుతుంది. ఇది రైతన్న మీద మరో కుట్ర, మరో పీడ. ఇక్కడ అసలు ప్రశ్న ఈ వ్యవస్థ ఎందుకు పనిచేయడం లేదు? ఎక్కడ బిగుసుబడి? కేంద్రం కోటా ప్రకారం పంపకపోతే, రాష్ట్రం న్యాయంగా పోరాడకుండా చేతులెత్తేయడం ఎందుకు? కేంద్రం పంపినా, రైతుకు చేరే దాకా ఎందుకు ఆలస్యం? వ్యవసాయ మార్కెట్ నిబంధనలు, సరఫరా మండళ్ల కార్యచరణలతో పాటూ గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖా అధికారుల పనితీరు మీదనూ కఠినంగా పర్యవేక్షణ ఉండాలి. రైతు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న ప్రశ్నకు ఇదొక కీలకమైన జవాబు. విత్తనాలూ లేవు, ఎరువులూ లేవు, భరోసా మాట అట్లే వదిలేయండి. రైతన్న నష్టాలు పోషించుకునేందుకు తాను వేసుకున్న అప్పులతో ఇంటికే బందీ అయ్యే స్థితికి వస్తున్నాడు. నిజానికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన లైంలైట్ ప్రకటనల ప్రకారం దేశవ్యాప్తంగా ఎరువుల సబ్సిడీకి భారీగా నిధులు కేటాయించినట్లు చెబుతుంది. కానీ వాటి అమలు స్థాయిలో ఉన్న విచ్చలవిడి వేరే మాట. ప్రస్తుత ఏడాదిలో రూ.1.75 లక్షల కోట్ల ఎరువుల సబ్సిడీగా కేంద్రం ప్రకటించింది. కానీ ఇదంతా కంపెనీలకు రిప్లేస్‌మెంట్ కింద చెల్లింపు మాత్రమే. రైతుకు ప్రత్యక్షంగా రాయితీ ఇచ్చే విధానాన్ని కేంద్రం ఇప్పటికీ ప్రవేశపెట్టలేదు. ఫలితంగా రైతన్న నేరుగా లాభపడటం కాదు మద్దతుదారులకు లాభాలు మాత్రమే. దీనికి తోడు రాష్ట్రంలో విస్తృతంగా ఉన్న రహస్య విత్తనఎరువు వ్యాపార ముఠాల ప్రభావం వల్ల అసలు రైతుకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని కలుపుకొని కేంద్రంతో పోరాడే శక్తి సక్రమంగా ప్రదర్శించాలి. 'కేంద్రం ఇవ్వడం లేదు' అనే తీరుతో రైతన్నను అసహాయంగా వదిలేయడం సరికాదు. సమస్యలు ఎదురైన ప్రతిసారి ఉద్యమాలూ, ధర్నాలూ జరిగే పరిస్థితి ఎప్పటికీ కొనసాగితే వ్యవసాయ రంగం మునిగిపోతుంది. వాస్తవానికి ఇది పార్టీ పరమైన సమస్య కాదు. రైతు సమస్యలకు ఎరువులు, నీరు, మార్కెట్ ధరలు అన్నీ సమగ్రంగా పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులదే. గల్లంతవుతున్న ఖరీదైన విత్తనాలు, కూలీలకి చెల్లించిన వేతనాల ఖర్చు, తక్కువ దిగుబడి... ఇవన్నీ కలిసి రైతన్నను మళ్లీ అప్పుల బాట పట్టించేస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి బయటపడాలంటే కేంద్రం, రాష్ట్రం కలిసి వ్యవస్థను నిష్పక్షపాతంగా గమనించి, మూలకారణాలపై చర్యలు తీసుకోవాలి. కేంద్రం ఇప్పటికైనా రాష్ట్రాల నుంచి వచ్చే డిమాండ్‌కు అనుగుణంగా నెలవారీగా ఎరువుల కోటా ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ పై పరిశీలన పెంచాలి. మండల వ్యవసాయ అధికారుల నుంచి జిల్లాస్థాయి నోడల్ అధికారుల వరకు సమన్వయంతో పని చేయించాలి. రైతులకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఎరువుల అధిక వినియోగం వల్ల పంట దిగుబడిపై అతి ఎక్కువ ప్రభావం ఉండదనే విషయాన్ని, నేలల విశ్లేషణ ద్వారా అవసరమైన న్యూట్రియంట్ సూచనలు వంటి సాంకేతిక సమాచారాన్ని ఇవ్వాలి.

## కీచక గురువులు

విద్యాలయం తలుపులు తెరచినప్పుడు
విజ్ఞానాన్ని ఒలకబోసే వేదిక అనుకున్నాను,
అందులో నేను సురక్షితం అనుకున్నాను,
కానీ,ఆ రాత్రి విద్యలయం గుమ్మం ముందు
శవపేటిక అయింది.

పుస్తకాల్లో కాకుండా,
అవమానంలో పాఠాలు నేర్చుకున్నాను.
మాస్టారేమో గుణాల్ని నేర్పాల్సినవాడు,
నా శరీరం పై కన్నేస్తున్నాడు.

చదివితే ప్రపంచాన్ని చూడగలనని చెప్పారు,
కానీ అక్కడే కళ్ళు మూయాల్సి వచ్చింది.
ఆ గదిలో నన్ను అణచినప్పుడు
మూగబోయిన గోడలే నా మొర వినాల్సి వచ్చింది.

ప్రిన్సిపాల్ వద్దకు వెళ్లాను
అక్కడ న్యాయాన్ని కాదు,
నిస్సహాయతను చూశాను.
ఫిర్యాదులు ఎవరూ వినలేదు
నా శ్వాస ఆగిన తర్వాతే చట్టం కళ్లు తెరిచింది.

ఒక విద్యార్థిని మరణించిన తర్వాతే
ఓ కమిటీ ఏర్పడింది
నా జీవితం విలువ తలచుకోవడానికి
ఒక ఆదేశం అవసరమైపోయింది.

నన్ను కాపాడలేకపోయిన ఈ వ్యవస్థ
ఇతరుల కోసం మారాలి అని
నా చివరి శ్వాస కోరుకున్నది.
నా కళ్ళలో చిమ్మిన అగ్ని
ఇంకెవరూ బలి కాకూడదనుకున్నది.

-షహనాజ్

భక్తి

## సర్వ శుభప్రదం శ్రావణం



ఏ మహిళ దోసిట శనగల మూటను పలకలించినా, పాదాలకు రాసుకున్న పసుపును పరామర్శించినా, శిరసు మీద అక్షతలను చూసి విశేషమేమిటని అడిగినా, ముంజేతి చేమంతి పూలతోరాన్ని ముచ్చటగా మాట్లాడించినా, అన్నిటికన్నా ముందుగా కొత్త పట్టుచీరల పెళపెళలను విన్నా, కొత్త బంగారు నగల తళతళలను కన్నా, తల పైకెత్తినప్పుడు... 'ఎప్పుడు కురుస్తానో నాకే తెలియదం'టూ నల్లని రూపంతో, ఫెళఫెళ గర్జన ధ్వనులతో కనిపిస్తున్న మేఘాలను చూసినా... 'ఇంకేముంది? ఇది శ్రావణం సుమా!' అని అర్థమైపోతుంది. ఇదంతా అత్యంత మనోహరం కదూ!

నేటినుంచి శ్రావణమాసం

మంగళగౌరీ వ్రతం ఎందుకంటే...

శ్రావణ మాసం వ్రతాల మాసం. విశేషమేమిటంటే... శ్రీమహాలక్ష్మికి ప్రీతికరమైన శ్రావణ మాసంలో మంగళగౌరికి కూడా సముచిత స్థానం ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ప్రతి మంగళవారం ఆరాధించేది గౌరీ దేవినే. హిమవంతుని పుత్రిక అయిన శైలజ... వర్షంలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, చలికి గడ్డకట్టుకుపోతూ ఉన్నా చలించకుండా తపస్సు చేసింది. దానితో ఆమె శరీరం గౌర వర్ణానికి (ఎండిపోయిన లేత పసుపుపచ్చ దర్భ గడ్డి రంగులోకి) మారింది. అందుకే ఆమె 'గౌరి' అయింది. శంకరుణ్ణి తన భర్తగా (పినాకపాణిం పతిమాప్తు మిచ్ఛతి) భావించి, చివరకు ఆ మంగళకరమైన లక్ష్యాన్ని సాధించింది కాబట్టి ఆమెను "మంగళ గౌరి' అని పిలుస్తాం. ఆ గౌరి తన కోరికను నెరవేర్చుకొని, కాబోయే భర్తను తన వద్దకు రప్పించుకొని, తన మాట వినేలా ఏ విధంగా చేసుకుందో... అటువంటి శక్తిని తనకు ఇవ్వాలని ప్రార్థించడానికి, ఆ శక్తిని పొందడానికి వివాహంలో ప్రతి వధువుతో గౌరీ పూజ చేయిస్తారు. అంటే మంగళగౌరీ వ్రతం అనేది భార్యాభర్తల మధ్య అన్యోన్యత సిద్ధించడం కోసం చేసేది. ఆ గౌరీదేవి శంకరుణ్ణి వివాహం చేసుకున్నాక పార్వతిగా లోక ప్రసిద్ధురాలయింది. విఘ్నాలను నివారించగల శక్తి ఉన్న గణపతి, సంతానాన్ని ప్రసాదించి, సర్ప దోషాన్ని పోగొట్టగలిగే శక్తి ఉన్న కుమార స్వామి ఆమె సంతానం. కాబట్టి... మంగళ గౌరీ వ్రతం ఆచరించడం అన్యోన్య దాంపత్యం కోసం, విఘ్ననాశనం కోసం, సంతాన ప్రాప్తికోసం,

శ్రావణమాసంలో మహిళలు అత్యంత శ్రద్ధాభక్తులతో చేసుకొనేది వరలక్ష్మీ వ్రతం. చిత్తడి చిత్తడిగా ఉండే వర్షాకాలంలో ఈ వ్రతాన్ని నిర్దేశించడానికి కారణం... వర్షానికి తడిసి భూమినుంచి వచ్చే పంటే గొప్ప ధనం అని చెప్పడానికే. అలాగే... మహా ధనవంతురాలికి, సంతానం లేక తపన పడుతున్న వారికి, అత్తమామలతో సఖ్యత లేని వారికి, అనారోగ్యంతో, ఇతర సమస్యలతో తల్లడిల్లుతున్నవారికి ధనం ఇస్తే ప్రయోజనం ఉంటుందా? అది చెరువుకు జలదానం చేసినట్టే కదా! కాబట్టి తాను సంపదకు సంకేతం అయినప్పటికీ... ఎవరైతే తనను పూజించి, తనకు ఏ లోపం ఉందో ఆ లోపం తీరడం కోసం దేన్ని వరంగా (వృణుతే ఇతి) కోరుతారో దాన్ని ఇస్తానంది శ్రీమహాలక్ష్మి. ఆ విధంగా తనను వరలక్ష్మిగా, తన పూజను వరలక్ష్మీ పూజగా స్థిరపరుచు కుంది. ఆమెతో పాటు మంగళగౌరిని కూడా ఈ నెలరోజులూ ఆరాధించాలనే నిర్దేశానికి కారణం... శివుని పత్ని అయిన గౌరికి, విష్ణు పత్ని అయిన తనకు, అలాగే శివకేశవులకు ఎలాంటి భేదం లేదని దృఢంగా ప్రకటించడానికే.





## నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

**న్యూఢిల్లీ-నవభూమి:** బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయి తే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

## అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు



**న్యూఢిల్లీ-నవభూమి:** మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మ ళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాతతేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాల ను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసిం ది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియ ల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్టు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కో'గా) ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

## ఇదేం తీర్పు..వివేకాన్ని ఉపయోగించారా?



**న్యూఢిల్లీ-నవభూమి:** చిత్రదుర్గ రేణుకా స్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా.?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆ్రర?శయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేసలు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది.గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లొకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించా రు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు.

## ఒక్కసారిగా కుప్పకూలిన పాఠశాల పైకప్పు.. నలుగురు చిన్నారుల దుర్మరణం



**థానే-నవభూమి:** ఒక్కసారిగా పైకప్పు కూలిపోయిం ది. ఈ ఘటన జరిగిన వెంటనే.. స్థానికులు, గ్రామస్థులు అక్కడకు చేరుకున్నారు. పిల్లలను రక్షించే ప్రయత్నం చేశారు. మరోవైపు పోలీసులు, అంబులెన్సులకు ఫోన్ చేసి చెప్పగా.. హుటాహుటిన అందరూ రంగంలోకి దిగారు. ముఖ్యంగా సహాయక బృందాలు వచ్చి శిథిలాలను తొలగిస్తూ.. పిల్లల్ని కాపాడేందుకు చర్యలు చేపడుతున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి జేసీబీ వంటి భారీ యంత్రాలను కూడా రంగంలోకి దించారు. అయితే ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. వారిని మృదేహాలను కూడా ఇప్పటికే బయటకు తీశారు.అంతేకాకుండా 17 మంది వరకు చిన్నారులు గాయపడగా.. వారందరినీ తక్షణమే మనోహర్ థానా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి తరలించారు. ప్రస్తుతం వీరందరికీ అత్యవసర వైద్య చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. మరోవైపు భవనం శిథిలావస్థలో ఉందని.. దీనిపై గతంలోనే అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఫిర్యాదు చేసినప్పుడే భవనాన్ని బాగు చేసి ఉంటే.. ఇంత ఘోరం జరిగుండేది కాదంటూ కన్నీళ్లు పెడుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, జిల్లా యంత్రాంగ అధికారులు.. ఈ పైకప్పు కూలిపోవడానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ స్పందించారు. ఈ విషాద ఘటన తనను ఎంతో బాధించిందని చెప్పారు. గాయపడిన చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని.. వారి చికిత్సకు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అలాగే భవనం పైకప్పు ఎలా కూలిపోయిందో తెలుసుకునేందుకు విచరామ జరిపిస్తామని కూడా హామీ ఇచ్చారు.

## రామేశ్వరం కేఫ్ పొంగల్‌లో పురుగు..

### ఫేక్ వీడియోతో పాతిక లక్షలు కొట్టేసే ప్లాన్!



**బెంగుళూరు-నవభూమి:** శుచి, శుభ్రత, నాణ్యతతో పాటు దక్షిణ భారత ఆహారానికి తిరుగులేని రెస్టారెంట్‌గా గుర్తింపు పొందింది దేశ ఐటీ రాజధాని నగరం బెంగళూరులోని 'ది రామేశ్వరం కేఫ్'. అయితే, ఆ కేఫ్ కొనుగోలు చేసిన పొంగల్‌లో పురుగు వచ్చిందని ఓ వినియోగదారుడు సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. అయితే, ఈ వీడియోపై స్పందించిన రామేశ్వర్ కేఫ్.. ఇదంతా బూటకపు ప్రచారమని, ఆహారం కలుషితమైందని డ్రామా ఆడి తమ నుంచి డబ్బు కాజేయడానికి చేసిన కుట్ర అని పేర్కొంది .నకిలీ వీడియోతో తప్పుడు ప్రచారం చేసినవారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెంగళూరు విమానాశ్రయం ఔట్‌లెట్‌లో కొనుగోలుచేసిన పొంగల్‌లో పురుగు వచ్చిందని తమ బ్రాండ్ పేరు దెబ్బతీయడానికి తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొంది.ఓ కస్టమర్ బెంగళూరు విమానాశ్రయం ఔట్‌లెట్‌లో తనకు వడ్డించిన పొంగల్‌లో పురుగు కనిపించిందని ఆరోపిస్తూ.. పురుగు ఉన్నట్టు చూపించే వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో వైరల్ అయ్యింది. అంతేకాదు, గొడవ చేయొద్దంటూ చెల్లించిన రూ.300 బిల్లును తిరిగిచ్చేశారని చెప్పారు. తాజాగా, దీనిపై"ది రామేశ్వరం కేఫే" నిర్వాహకులు స్పందిస్తూ.. 'ఐదు నుంచి ఏడుగురు వరకు ఉన్న గుంపు కస్టమర్ల ముందు గలాటా సృష్టించి, పొంగల్‌లో పురుగు ఉందని తప్పుడు ఆరోపణలు చేశారు.' అని తెలిపారు. "తర్వాత వారిలో కొంతమంది వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామంటూ బెదిరించారని, కొద్దిసేపటికి ఫోన్ చేసి ఆ వీడియో బయటకు రాకుండా ఉండాలంటే రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు' అని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులకు కాల్ రికార్డులు, మెసేజ్ స్క్రీన్‌షాట్లు, ఇతర ఆధారాలు సమర్పించామని, బెదిరింపులపై తక్షణమే చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరామని వారు వెల్లడించారు. ది రామేశ్వరం కేఫ్ యజమాని దివ్య రాఘవేంద్ర మాట్లాడుతూ:.. 'మా ఔట్‌లెట్ వడ్డించిన ఆహారంలో పురుగు ఉందన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని.. వీటి ఖండిస్తున్నాం' అన్నారు.'ఆహారం శుచి, పరిశుభ్రత విషయం లో ఎటువంటి రాజీపడం... విమానాశ్రయాల వంటి సున్నితమైన ప్రదేశాల్లో అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తాం.. కేవలం బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు కాజేయడానికి చేసిన కుట్ర ' అని ఆమె చెప్పారు. అంతేకాదు, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయని, కొందరు కస్టమర్లు తామే ఉద్దేశపూర్వకంగా ఆహారంలో రాళ్లు, పురుగులు పెట్టి రెస్టారెంట్ మేనేజ్‌మెంట్‌ను దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయని వెల్లడించారు.

"ఇలాంటి బెదిరింపులకు మేము భయపడం... అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నాం. ఇలాంటి అనైతికత చర్యలను బయట పెట్టేందుకు, భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చట్టపరంగా ఎదుర్కొంటాం' అని ఆమె ఉద్ఘాటించారు. మీడియా తప్పుడు సమాచారం వ్యాప్తిచేయకుండా.. నిజాయితీగా పని చేసే వ్యాపార సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయకుండా సంయమనం పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


## అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది ఎయిరిండియా పైలట్లు సిక్ లీవ్!



**అహ్మదాబాద్-నవభూమి:** గత నెల 12న అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ దుర్ఘటన తర్వాత నాలుగు రోజుల్లో 100 మందికిపైగా ఏయిరిండియా పైలట్లు మెడికల్ లీవ్ తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేసింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహుల్ గురువారం లోక్‌సభలో ప్రసంగిస్తూ.. 274 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. విమాన ప్రమాదం జరిగిన రోజే 51 మంది పైలట్లు, 61 మంది ఫ్లైట్ ఆఫీసర్లు లీవ్ పెట్టడం ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది." ఇటువంటి ఘటనల తర్వాత సిబ్బందిలో మానసిక ఒత్తిడిని గుర్తించి, దాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని మంత్రి వ్యాఖ్యానించారు. 2023 ఫిబ్రవరిలోనే కేంద్రం అన్ని ఎయిర్‌లైన్స్‌కు పలు సూచనలు చేసింది. వైద్య పరీక్షల సమయంలో పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడం, పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పియర్ సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు చేసి, పైలట్లు, ఏటీసీలకు మానసిక ఒత్తిడిని గుర్తించేందుకు, ఎదుర్కొనేందుకు సహాయం చేయాలని సూచించింది.కాగా, సిబ్బంది విశ్రాంతి, శిక్షణ, ఆపరేషన్ లోపాలపై డీజీసీఏ నుంచి నాలుగు షోకాజ్ నోటీసులు అందినట్టు ఎయిరిండియా ధ్రువీకరించింది. గతేడాది తమ సంస్థ అందజేసిన స్వచ్ఛంద నివేదిక ఆధారంగా ఈ నోటీసులు జారీ అయినట్టు తెలిపింది. ఎయిరిండియా ప్రతినిధి స్పందిస్తూ: 'మా స్వచ్ఛంద నివేదికల ఆధారంగా వచ్చిన నోటీసులే... వాటికి తగిన విధంగా స్పందిస్తాం సిబ్బంది, ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీలేదు' అన్నారు. కాగా, గత ఆరు నెలల్లోనే ఎయిరిండియాకు 13 భద్రతా ఉల్లంఘనల నోటీసులు రావడం గమనార్హం.రెండు రోజుల కిందట హాంకాంగ్ నుంచిడి ఢిల్లీకి వచ్చిన 21 విమానంలో ల్యాండ్ అయిన కాసేపటికే మంటలు చెలరేగాయి. దీనికి ముందు రోజు కోచి-ముంబయి ఫ్లైట్ రన్‌వే అదుపుతప్పడంతో ఇంజిన్ కవర్ దెబ్బతింది. అలాగే, ఢిల్లీ-కోల్‌కతా విమానం చివరి నిమిషంలో టేకాఫ్ నిలిచిపోయింది. ఇలా వరుస ఘటనలు ఎయిరిండియా విమానాల్లో భద్రతపై ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందజేసింది.

పైలట్లు ఇంధనం స్విచ్ఛ ఆఫ్ చేసినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డులో ఉందని విదేశీ మీడియా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను పైలట్ల సంఘం, విమానయాన నిపుణులు తీవ్రంగా ఖండిస్తున్నారు. బోయింగ్ విమానాలు నడుపుతున్న అన్ని దేశీయ విమానయాన సంస్థలకు ఇంధన స్విచ్‌లను పరీక్షించాలని డీజీసీఏ ఆదేశించింది.

## మూడ్రోజులుగా ఆస్పత్రిలోనే తమిళనాడు సీఎం..



**చెన్నై-నవభూమి:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోగ్యంపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలకు తెరపడింది. ఇటీవల ఉదయం వాకింగ్ చేస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను చెన్నైలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. గత మూడు రోజులుగా ఆయన అక్కడే ఉండగా.. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఆయన పరిస్థితి బాగానే ఉందని చెప్పిన వైద్యులు.. తాజాగా ఆయనకున్న సమస్య గురించి వెల్లడించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోగ్య పరిస్థితిపై అపోలో వైద్యులు.. ఒక బులెటిన్‌ను విడుదల చేశారు.

ఈ బులెటిన్ ప్రకారం.. ఆయన గుండె స్పందన రేటులో కొన్ని తేడాలు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో గుర్తించారు. ఈ తేడాలే ఆయనకు తలతిరగడానికి కారణమని నిర్ధారించారు. గుండె లయలో ఏర్పడిన ఈ తేడాలను సరి చేయడానికి.. హృద్రోగ నిపుణుడు డాక్టర్ జి. సెంగుట్టువేలు నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం ఆయనకు ఒక థెరప్యూటిక్ విధానాన్ని (చికిత్సా ప్రక్రియ) నిర్వహించింది. అలాగే ప్రతిరోజు నిర్వహించిన యాంజియోగ్రామ్ పరీక్ష నివేదిక సాధారణంగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు. ప్రస్తుతం సీఎం స్టాలిన్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. మరో రెండు రోజుల్లో ఆయన తన సాధారణ విధులను తిరిగి ప్రారంభించే అవకాశం ఉందని బులెటిన్‌లో పేర్కొన్నారు.: ఏం కావాలంటే అది చేస్కోండి.. 'వీరమల్లు' బాయ్‌కాట్ ట్రెండ్‌పై పవన్ రియాక్షన్ ఈ ఘటనతో తమిళనాడు రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో కొద్దిపాటి ఆందోళన నెలకొన్నా.. ఇప్పుడు వైద్యులు విడుదల చేసిన బులెటిన్‌తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ముఖ్యమంత్రి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలుసుకుని సంబుర పడిపోతున్నారు. ముఖ్యంగా ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ఆయన పనుల్లో నిమగ్నం కావాలని కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతూనే ఉంది. అయిత గుండె లయలో తేడాలు వంటి సున్నితమైన అంశం బయట పడటంతో వైద్య బృందం అత్యంత జాగ్రత్తగా చికిత్స అందించింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండడంతో.. మరో రెండు రోజుల్లోనే డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు.

## మోహన్ భాగవత్‌తో ముస్లిం ప్రముఖుల భేటీ



**న్యూఢిల్లీ-నవభూమి:** వివిధ సమస్యల పరిష్కారానికి హిందూ, ముస్లిం మతాల మధ్య చర్చలు జరగాల్సిన అవసరం ఉందని ఇరు మతాల ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ గురువారం ఇక్కడి హరియాణా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో దీనిపై అంగీకారం కుదిరింది. ఈ సమావేశానికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరయ్యారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కృషన్ గోపాల్, ఇంద్రేష్ కుమార్‌లు ఉన్నారు. ముస్లిం పక్షాన 60 ప్రముఖ ఇమామ్‌లు, ముఫ్తీలు, మదర్సాల మొహత్‌మిమ్‌లు పాల్గొన్నారు. మూడున్నర గంటల పాటు చర్చలు కొనసాగాయి. జాతీయ అంశాలపై చర్చలు జరిగాయని ఇమామ్‌ల ఆర్గనైజేషన్ చీఫ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసీ చెప్పారు. మందిరాలు-మసీదులు, పూజారులు-ఇమామ్‌లు, గురుకులాలు-మదర్సాల మధ్య తరచూ సంభాషణలు జరుగుతుండాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీనిని ఇమామ్ ఆర్గనైజేషన్-ఆరెస్సెలు ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు.

## జ్యోతిష్య మోసం : న్యాసావ్ కౌంటీలో వ్యక్తి అరెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** నకిలీ జ్యోతిష్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఒక వ్యక్తిని అమెరికాలోని న్యాసావ్ కౌంటీ పోలీసు శాఖ అధికారులు జూలై 17, 2025న అరెస్ట్ చేశారు. క్వీన్స్‌కు చెందిన 33 ఏళ్ల హేమంత్ కుమార్ మునెప్ప ఈ మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 3న ఒక 68 ఏళ్ల వృద్ధురాలు జ్యోతిష్య సేవలు పొందేందుకు హేమంత్‌కు చెల్లించింది. అనంతరం, జూలై 17న హేమంత్ ఆమెను హిక్స్‌విల్లేలోని అంజనా జీ అనే ప్రదేశానికి రప్పించి, మరోసారి జ్యోతిష్య సేవలకు గాను 42,000 (సుమారు ?35 లక్షలు) డిమాండ్ చేశాడు. ట్రంప్ మరో బాంబు ఈ భారీ మొత్తాన్ని సేకరించేందుకు హేమంత్ బాధితురాలిని బ్రాడ్‌వేలోని ఒక బ్యాంకుకు తీసుకెళ్లి నగదు విత్‌డ్రా చేయించేందుకు ప్రయత్నించాడు. అయితే బ్యాంకు సిబ్బందికి అనుమానం వచ్చి ఇది మోసం కావచ్చని అప్రమత్తమయ్యారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హేమంత్‌ను బ్యాంక్ పార్కింగ్ లోపలనే అదుపులోకి తీసుకున్నారు. హేమంత్ కుమార్ మునెప్పపై గ్రాండ్ లార్సెనీ , యటెంప్టెడ్ గ్రాండ్ లార్సెనీ, ఫార్చ్యూన్ టెల్లింగ్‌కు సంబంధించిన రెండు కేసులు నమోదయ్యాయి. ఈ మోసానికి సంబంధించి బాధితులెవరైనా ఉంటే, వారు న్యాసావ్ కౌంటీ సెకండ్ స్క్వాడ్‌ను 516-573-6200 నంబర్‌కు లేదా 911కు కాల్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లక్షన్నరకే టాటా నానో 2025: మళ్లీ మిరాకిల్ చేస్తుందా ఈ చిన్నది?

**న్యూఢిల్లీ-నవభూమి:** ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడం, పార్కింగ్ స్థలం దొరకక ఇబ్బంది పడటం వంటి సమస్యలు నానాటికీ ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో చిన్న కార్లకు, ముఖ్యంగా సిటీ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాటా మోటార్స్ చూస్తోంది. 2008లో 'లక్ష రూపాయల కారు'గా సంచలనం సృష్టించిన టాటా నానో, ఇప్పుడు సరికొత్త రూపంలో, అత్యాధునిక ఫీచర్లతో తిరిగి రాబోతోంది. 2025లో భారత రోడ్లపై పరుగులు పెట్టడానికి సిద్ధమవుతున్న ఈ చిన్న కారు, మధ్య తరగతి కలలను మళ్ళీ నిజం చేస్తుందా? అని అందరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. సింగిల్ ఛార్జింగ్‌తో 490 కి.మీ. మార్కెట్లోకి 'కియా' సంచలనం దేశంలోని మధ్య తరగతి ప్రజల కలల కారు టాటా నానో మళ్లీ ఒకసారి కొత్త రూపంలో భారత్ రోడ్లపై పరుగులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. 2008లో టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా ప్రవేశపెట్టిన ఈ చిన్న కారును "రూ.లక్ష కారు"గా గుర్తించారు. ఇప్పుడు 2025లో నానో మళ్లీ పునరాగమనానికి రంగం సిద్ధం చేస్తోంది. అయితే ఈసారి అది కేవలం చవకైన కారు మాత్రమే కాదు, అత్యాధునిక ఫీచర్లు, ఆకర్షణీయమైన లుక్‌తో కూడిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌గా మారుతోంది. ఆ నగరంలోనే.. వాహన రూపం, డిజైన్ అప్‌డేట్ కొత్త టాటా నానో ఎంతో స్టైలిష్‌గా, ఆధునిక రూపంలో వచ్చేస్తోంది. హెక్సాగోనల్ ఫ్రంట్ గ్రిల్, ఎల్ఈడి హెడ్‌ల్యాంప్స్, డేఅర్లైట్స్‌బోల్డ్ అల్లాయ్ వీల్స్, కొత్త కలర్ ఆప్షన్లు ఈ కారును మరింత ఆకర్షణీయంగా మార్చాయి. కేవలం 3.1 మీటర్ల పొడవు, 180 మి.మీ.ల గ్రౌండ్ క్లియరెన్స్తో భారత నగరాల్లో రద్దీ ట్రాఫిక్, చిన్న పార్కింగ్ స్థలాల్లో ఇది సౌకర్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది నిజంగా నగరం కోసమే రూపొందించబడిన కారు అని చెప్పొచ్చు. కలిసొచ్చే కాలానికి.. ఫ్యాక్టరీ నుంచి ఇంటికే నడిచొచ్చే టెస్లా వై కారుఇంజిన్, మైలేజ్, ట్రాన్స్‌మిషన్ ఈ కొత్త నానోలో 624 సీసీ ట్విన్-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉండబోతోంది. ఇది 38%PS |ŸesY, 51%Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 5-స్పీడ్ మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో పాటు ఆటోమెటిక్ మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే, ఇది లీటరుకు 40 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇవ్వగలదనే అంచనాలు ఉన్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
10
శనివారం
26 జులై 2025





## ఒంటరిగా ఉంటే డయాబెటిస్ వచ్చే రిస్క్ ఎక్కువట!

ఒంటరితనం లోకువ ఒంటరిగా ఉంటే డయాబెటిస్ వచ్చే రిస్క్ ఎక్కువట! అదీ ముఖ్యంగా మహిళల్లో. ఒంటరిగా ఉండటం అంటే ఏకాకి అని కాదు! మానసిక బాధలతో ఒంటరిగా ఉండేవాళ్లను పట్టుకునేందుకు షుగర్ కాచుకొని కూర్చుంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే ఒంటరితనం మన ఆరోగ్యాన్ని దెబ్బతీసి.. సైలెంట్‌గా డయాబెటిస్ రుగ్మతకు తలుపులు తెరుస్తుందట.ఎవరితో కలవకుండా, కాస్త నిరాశలో ఉండే మహిళలకు డయాబెటిస్, హై బ్లడ్‌షుగర్ వచ్చే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, తలకు మించిన బాధ్యతలతో సతమతమయ్యే వారినీ షుగర్ పలకరిస్తుందట! నలుగురిలో కలవకుండా దూరం పాటించేవారికి చక్కెర రుగ్మత దగ్గరవుతుందట!!

కరోనా తర్వాత చాలామందిలో ఒంటరితనం పెరిగింది. ఇది మహిళలకు పెద్ద సవాలుగా మారుతున్నదని పరిశోధకులు గుర్తించారు. 'మహిళలు చాలాసార్లు తమ సమస్యలను పంచుకోవడానికి వెనకాడతారు. ఇది వాళ్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. డాక్టర్లు కూడా పేషెంట్లను చూసేటప్పుడు వాళ్ల ఒంటరితనం గురించి కచ్చితంగా అడగాలి' అని పరిశోధకులు అంటున్నారు.అందుకే.. మీరు ఇంట్లో ఎంత బిజీగా ఉన్నా సరే.. మీ ఫ్రెండ్స్, బంధువులు, పక్కింటి వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. వారానికి ఒకసారైనా అలా బయటికి వెళ్లండి. మీ మనసులో ఏదైనా ఉంటే బెస్టీలతో పంచుకోండి. వ్యాయామం చేయండి. చిన్నచిన్న పనులతోనైనా బయటి ప్రపంచంతో కనెక్ట్ అవ్వండి.



# ఫేక్ వెడ్డింగ్‌ల హవా
# జెనరేషన్ జెడ్ కొత్త ట్రెండ్



ఎవరో పిలిస్తేనే పెండ్లికి వెళ్లాలన్న రూలేమీ లేదు. టికెట్ కొనుక్కుంటే వెడ్డింగ్ కార్డ్ అందినట్టే. పట్నంలో ఇప్పుడు ఫేక్ వెడ్డింగ్‌ల హడావుడి నడుస్తున్నది! పెండ్లి చేసుకోవాలన్న ఆలోచన కంటే, ఫేక్ వెడ్డింగ్‌లో ఎంజాయ్ చేయాలని జెనరేషన్ జెడ్ ఫిక్సయింది. ఈ ఆసక్తిని క్యాష్ చేసుకునేందుకు ఈవెంట్ మేనేజర్లు ఫేక్ వెడ్డింగ్ పార్టీలకు రా రమ్మని ఆహ్వానిస్తున్నారు.

%ప్రవాస భారతీయ విద్యార్థి ప్రఫుల్ దాస్ మాక్ షాదీ 2025 పేరుతో కార్నెల్ యూనివర్సిటీలో ఓ తంతు నిర్వహించాడు. అచ్చం మన ఊళ్లల్లో జరిగినంత ముచ్చటగా అమెరికా గడ్డపై తలపెట్టిన భారతీయ పెండ్లికి అందరినీ ఆహ్వానించాడు. పల్లెల్లోనే పెండ్లి వేడుక గంటలకు కుదించుకుపోతే.. వలసపోయిన చోట వివాహ సంబురాన్ని మూడు రోజులు జరిపి.. పెండ్లిలోని తంతులన్నీ పరిచయం చేశాడు. ఓ రోజు హల్దీ పండుగ రెండో రోజు గోరింటాకు ముచ్చట మూడో రోజున సప్తపది ఇలాగన్నమాట. అమెరికాలోని ఎన్‌ఆర్ఐ యువతకు భారతీయ హిందూ వివాహ సంప్రదాయాన్ని పరిచయం చేయడానికి ఈ ఈవెంట్‌ని పకడ్బందీగా నిర్వహించాడు. పెండ్లి కొడుకు, పెండ్లి కూతురు మినహా.. అన్ని కార్యక్రమాలూ సంప్రదాయబద్ధంగా చేపట్టాడు. దీని స్ఫూర్తితో ఇప్పుడు నైట్ పార్టీలకు మాక్ వెడ్డింగ్ థీమ్ విస్తరించింది.

జుమ్మా కి రాత్‌ఢిల్లీలో పార్టీలు, ఈవెంట్స్‌కి మెహ్రౌలీ ఫేమస్. ఆ వీధిలోని ఓ రెస్టారెంట్‌లోని రూఫ్‌టాప్ ఏప్రిల్ 25న ఫేక్ సంగీత్ వేడుకకు వేదికైంది. కుతుబ్ మినార్ కనిపిస్తూ ఉండే రూఫ్‌టాప్‌పై జరిగే సంగీత్ సెలబ్రేషన్‌కి 550 రూపాయలు టికెట్. సోషల్ మీడియాలో ఈ ఫేక్ సంగీత్ ప్రకటన చూసి అవంతికా జైన్ అనే అమ్మాయి కాలేజ్‌మేట్స్‌కి షేర్ చేసింది. కాలేజీలో వెడ్డింగ్ థీమ్ పార్టీ చేసుకోవాలని చాలాసార్లు అనుకున్నారట. కానీ, సాధ్యం కాలేదు. ఆ కోరిక తీరే అవకాశం వచ్చిందనుకున్నారు. ఈ పార్టీకి డ్రెస్ కోడ్ తప్పనిసరి అని నిర్వాహకులు కండీషన్ పెట్టారు. సాధారణంగా క్లబ్‌లు, రెస్టారెంట్‌లలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ఏర్పాటు చేసే పార్టీలకు కురచ దుస్తులు ధరించి వచ్చే యువతే ఎక్కువగా ఉంటుంది. కానీ పార్టీ కాదు. పేరంటం కదా! అందుకు తగ్గట్టే రావాలని ప్రకటనలోనే హెచ్చరిక కూడా ఉందట. పచ్చని పందిళ్లు వేశారు. మెహందీ ఆర్టిస్టుల్ని రప్పించారు. పెండ్లి సందడిలో గోరింటాకు పండాలంటూ ఈవెంట్ ఆరంభంలోనే అమ్మాయిల చేతులకు మెహందీ పెట్టారు. ఎలాగూ పెండ్లి కూతురు లేదు. ముస్తాబు చేయాలన్న ముచ్చట తీర్చుకోవడం కోసం ఫొటో బూత్‌ని నవ వధువులా సిద్ధం చేశారు. ఈ ఫొటోబూత్‌లో ఫొటోలు దిగి నెట్టింట సందడి చేశారు అవంతికా, ఆమె స్నేహితులైన ఫేక్ పేరంటాళ్లు! శుక్రవారం సాయంత్రం బాలీవుడ్ పాటలు హోరెత్తిస్తుంటే.. బాజాలతో పోటీపడుతూ జెన్ జెడ్ చిందులేసింది. నిజమైన పెండ్లిలో ఎంత ఆనందమో ఈ నకిలీ పెండ్లిలోనూ అంతే సంతోషాలు ఉన్నాయన్నట్టుగా వేడుక సాగింది. ఇన్‌స్టా రీల్స్‌తో ఫ్రెండ్స్‌ని సర్‌ప్రైజ్ చేయడానికి ఈ వేడుక బాగా పనికొస్తుందని (ఫేక్) పెండ్లి పెద్దలు (మేనేజర్లు) చెబుతున్నారు.

వీకెండ్‌లో వెడ్డింగ్ పార్టీ!..వీకెండ్‌లో స్నేహితులతో చుక్క పార్టీ, జనవరి ఫస్ట్‌కి.. న్యూ ఇయర్ డే, ఫిబ్రవరి 14కి వాలెంటైన్స్ డే పార్టీలాగే పెండ్లిళ్ల సీజన్‌లో ఫేక్ వెడ్డింగ్ పార్టీలు చేసుకుంటున్నారు. ఇదంతా ఎందుకంటే?.. ఉద్యోగాలు చేసుకుంటూ, ఎక్కడో ఊరికి దూరంగా ఉన్న బ్యాచ్‌లర్‌ని పెళ్లికి రమ్మని బొట్టుపెట్టి పిలిచేవాళు ్లందరు. పిలిచినా పోవడం కుదరదు. అందుకే కుదిరితే కప్పు కాఫీ అన్నట్టు, వీలైతే వీకెండ్‌లోనే పెళ్లి పార్టీ ఉండాలని కోరుకుంటున్నారు. రొటీన్ పార్టీలకు భిన్నంగా ఉండే ఫేక్ వెడ్డింగ్ పార్టీకి ఇష్టమైన వాళ్ల వెంట వెళ్లొచ్చు. ఇష్టపడేవాళ్లను తీసుకుపోవచ్చు. మీరు అబ్బాయి తరపు వాళ్లా? అమ్మాయి తరపు వాళ్లా? అని అడిగేవాళ్లెవరూ ఉండరు. వద్దనే వాళ్లు అసలే ఉండరు. పైసలు పెట్టి టికెట్ కొంటే అంతా మనవాళ్లే. 'బామ్మర్ది పప్పన్నం లేదా' అని వస్తూపోతూ ఉన్నప్పుడు పెళ్లికాని ప్రసాదుల్ని వేధించే బావల కోసం ఫేక్ వెడ్డింగ్ పార్టీ టికెట్లు కొంటే పార్టీ ఇచ్చిన పేరు, సెలబ్రేట్ చేసుకున్న ఫీలూ దక్కుతుంది. బిజీ లైఫ్‌లో రిలాక్స్‌నిచ్చే వేడుక ఫేక్ వెడ్డింగ్ పార్టీ.

**ఇండోర్ పెళ్లి.. అవుట్ డోర్ పార్టీ!**

ఇండోర్‌లో గతనెల ఓ వింత పెండ్లి జరిగింది. ఆకాశమంత పందిరి. జిగేల్.. జిగేల్‌మనే అలంకారాలు, విద్యుద్దీపాలతో మంటపం వెలిగిపోతున్నది. పచ్చని తోరణాల మంటపం అతిథులతో కళకళలాడుతున్నది. వాళ్లు పిల్ల తరపు వాళ్లు కాదు. పిల్లాడి వాళ్లూ కాదు. వచ్చినవాళ్లంతా ఎవరికివాళ్లే! ఆన్‌లైన్‌లో వెడ్డింగ్ ఇన్విటేషన్ కొన్నారు. ముహూర్త సమయం సాయంత్రం ఆరు గంటలకు పెండ్లివారంతా వచ్చారు. వేద మంత్రాలు లేవు. మంగళ సూత్రాలు లేవు. కానీ, మేళతాళాలున్నాయి. ఆపై బారాత్ ఉంది. పప్పన్నంతో మొదలుపెట్టి తిన్నంత తిన్నారు. ఆ తర్వాత అలసిపోయేదాకా ఆడారు. ఈ ఉత్సాహం తెల్లవారిందాకా సందడి సందడిగా సాగింది!

**ఎన్నెన్ని వింతలో..**

మాక్ వెడ్డింగ్ (ఉత్తుత్తి పెళ్లి) మాట అందరూ కొత్తగా వింటున్నా, మాకు మాత్రం ఇది పాత పండుగే అంటున్నారు ఈవెంట్ మేనేజర్స్. సినిమా షూటింగ్‌లు, వాణిజ్య ప్రకటనల కోసం ఇలాంటి ఉత్తుత్తి పెండ్లిళ్లు చేస్తూనే ఉన్నామంటున్నారు. గత అక్టోబర్‌లో %బ్ఖ్రుఅస్త్రతీఅ-ఙు% గ్రూప్ 'బంధన్' పేరుతో వెడ్డింగ్ సర్వీస్‌ని ప్రారంభించింది. బంధన్ సేవల్ని ప్రకటించే వేడుక కోసం వరుడు, వధువు వేషధారణలో ఇద్దరు మోడల్స్ వచ్చారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిల్యానీ రూపొందించిన పెండ్లి దుస్తుల్లో ఆ జంట చూడముచ్చటగా ముస్తాబైంది. వివాహ వేదికను గొప్పగా డిజైన్ చేశారు. వేదికే కాదు వేడుక కూడా అంతే ఘనంగా నిర్వహించారు. ఇలాంటి ఫేక్ పెండ్లి ముచ్చటకు అతిథులను ఘనంగా ఆహ్వానిస్తున్నారు ఈవెంట్ మేనేజర్లు. మూడు రోజుల పెండ్లి వేడుక నిర్వహించడం నుంచే ఈ ఫేక్ వెడ్డింగ్ కాన్సెప్ట్ వచ్చిందంటున్నాడు జుమ్మా వెడ్డింగ్ ఈవెంట్ కంపెనీ సహ వ్యవస్థాపకుడు అయాన్. ఈ ఫేక్ పేరంటానికి ఏర్పాట్లను బట్టి టికెట్ ధర అయిదు వందలతో మొదలై మూడు వేల రూపాయల దాకా ఉంటున్నది.

ప్రేమ సందేశంగంఈవెనింగ్ పార్టీల నుంచి బర్త్ డే సెలబ్రేషన్స్‌లోకీ మాక్ వెడ్డింగ్ ట్రెండ్ విస్తరించింది. అన్‌మోల్ అనే యువకుడు తన పుట్టిన రోజున (ఫేక్) షాదీ జరుపుకొన్నాడు. కేక్ కట్ చేసినంత సింపుల్‌గా తనని తాను పెండ్లి చేసుకున్నాడు. ప్రేమించినవాళ్లని పెండ్లి చేసుకుంటారు.

# గజ్జె ఘల్లుమన్నది

**వెండి వెలుగులు: మువ్వల పట్టీలు అనగానే కళ్లముందు వెండి పట్టీలే మెదులుతాయి. అయితే తాజాగా పాత కాలంనాటి వెడల్పాటి పట్టీల ట్రెండ్ మళ్లీ పునరావృతమైంది. కాబట్టి ఒకటిన్నర అంగుళం వెడల్పు ఉండే పట్టీలు ఎంచుకోవాలి. ఆక్సిడైజ్ చేసినవైనా, చేయనివైనా ఫరవాలేదు. మరింత ఆకర్షణీయంగా కనిపించడం కోసం ఎనామిల్ లేదా రాళ్లు పొదిగిన పట్టీలు ఎంచుకుంటే చాలు!**

**ఆధునిక అలంకరణ:** ఆధునిక వస్త్రధారణకు కాలి పట్టీల అలంకరణ నప్పదేమో అనుకోవలసిన అవసరం లేదు. ఇలాంటి దుస్తులకు నప్పేలా 'సింగిల్ చైన్ యాంక్లెట్స్' కూడా తయారవుతున్నాయి. సన్నగా, మెరుపులీనే నగిషీలతో కూడిన ఈ రకం పట్టీలు ఎంతో సొగసుగా కనిపిస్తాయి. 10 నుంచి 25 గ్రాముల బరువులో దొరికే ఈ పట్టీలు కొనేటప్పుడు లింకులు బలంగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలి. అలాగే రెండు చివర్లూ కలిపే కొక్కెం ధృడంగా ఉండేలా చూసుకోవాలి.

**ముత్యాల పట్టీలు:** మధ్యస్తంగా ఉండే ముత్యాలతో తయారయ్యే ఈ రకం కాలి పట్టీలు నేటి తరం అమ్మాయిలకు చక్కగా నప్పుతాయి. ముత్యాల మధ్యలో వెండి లేదా బంగారంతో తయారైన గుండ్లు జోడించి తయారుచేసే ఈ పట్టీలు అటు సంప్రదాయ వేడుకలకూ, ఇటు ఆధునిక విందు వినోదాల్లో ధరించడానికి అనువుగా ఉంటాయి.









# గంజి తాగుదాం..!

గంజి సహజ ఔషధమని నిపుణులు చెబుతున్నారు. దీనిని తాగడంవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

గంజిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. వ్యాయామం చేసిన తరవాత, నీరసంగా అనిపించినప్పుడు ఒక గ్లాసు గంజి తాగితే తక్షణ శక్తి లభిస్తుంది.

ప్రతిరోజూ గంజి తాగడంవల్ల జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. మలబద్ధకం దూరమవుతుంది. పొట్ట సమస్యలు రావు.

వేసవికాలంలో తరచూ గంజి తాగుతూ ఉంటే వడదెబ్బ తగలదు. ఒక గ్లాసు గంజిలో చిటికెడు ఉప్పు, కొద్దిగా నిమ్మరసం కలుపుకుని తాగితే శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. డయేరియాను నిరోధిస్తుంది.

గంజిలో బి 1, బి 2, బి 6 విటమిన్లతోపాటు మెగ్నీషియం, పొటాషియం లాంటి మినరల్స్ ఉంటాయి. ఇవి జీవక్రియలను వేగవంతం చేయడంతోపాటు మెదడు పనితీరుని క్రమబద్ధీకరిస్తాయి.

గంజి తాగడం వల్ల చర్మానికి తేమ అంది ఆరోగ్యంగా కనిపిస్తుంది. మొటిమలు, గుల్లలు రాకుండా ఉంటాయి. శిరోజాలు చక్కగా పెరుగుతాయి.

గంజిలో ఉండే పోటాషియం శరీరంలో సోడియం స్థాయిని నియంత్రిస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా పనిచేస్తుంది.

గంజిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. అనారోగ్యంతో ఉన్నప్పుడు గంజి తాగితే రోగనిరోధక శక్తి మెరుగవుతుంది.






# మనకొద్దీ మోనోడైట్ బరువు

బరువు తగ్గాలనుకునేవాళ్లు రకరకాల డైట్ ప్లాన్‌లు ఫాలో అవుతుంటారు. పక్షం రోజులు పని గట్టుకొని కడుపు మాడ్చుకుంటారు. లాభం లేదనుకొని మళ్లీ వెనక్కి తగ్గుతారు. కానీ, వెయిట్ లాస్ కోసం తహతహలాడుతున్న వారికోసం ఇప్పుడు నయా ట్రెండ్ ఒకటి పరిచయమైంది. అదే మోనో డైట్. ఈ విధానంలో రోజంతా గానీ, ఒక భోజనంలో గానీ ఒకే రకమైన ఆహారం తీసుకోవడమే మోనో డైట్ సూత్రం. ఉదాహరణకు ఒక రోజు కేవలం అరటిపళ్లు మాత్రమే ఆరగించాలి. ఇంకోరోజు కేవలం గుడ్డు వెరైటీలపై ఆధారపడాలి. ఇలా చేయడం వల్ల సులువుగా బరువు తగ్గొచ్చని కొందరు చెబుతున్నారు. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చాలామంది సెలెబ్రిటీలు దీన్ని ఫాలో అవుతున్నారు. ఆ స్టార్లను అభిమానించే వాళ్లు సైతం ఈ విధానానికి జై కొడుతున్నారు. ఈ పద్ధతిలో బరువు తగ్గడం సాధ్యమేనా అంటే.. భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**కీడే ఎక్కువ..**మొదట్లో బరువు తగ్గినట్టు అనిపించినా, మోనోడైట్ వల్ల నష్టాలే ఎక్కువ అంటున్నారు పోషకాహార నిపుణులు. 'ఈ డైట్ వల్ల శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలూ అందవు. ఫలితంగా దీర్ఘకాలంలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి' అని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, మోనోడైట్ వల్ల శరీర మెటబాలిజం మందగిస్తుంది. సరైన ప్రొటీన్లు, ఫైబర్ లేని ఆహారం వల్ల కండరాల శక్తి తగ్గుతుంది. బరువు తగ్గడం మాట అటుంచితే.. జీవక్రియలు పట్టు తప్పే ప్రమాదం ఉందంటున్నారు. పైగా, ఈ తరహా డైట్‌ను మొదట్లో ఉత్సాహంగా పాటించినా.. పోనుపోనూ బోర్ కొట్టేస్తుంది. ఇలాంటి షరతులతో కూడిన డైట్ దీర్ఘకాలం కొనసాగించడం సాధ్యం కాదంటున్నారు నిపుణులు. మొండిగా పాటించినా.. మోనోడైట్ వల్ల ప్రయోజనాల కన్నా దుష్పరిణామాలే ఎక్కువని వాళ్లు తేల్చి చెబుతున్నారు.

**కొవ్వు కరగదు..**కొన్ని రోజులపాటు ఈ డైట్ ఫాలో అయితే బరువు తగ్గినట్టు అనిపించవచ్చు. కానీ, ఇది ఎక్కువగా శరీరంలో నీటిని తగ్గిస్తుందే కానీ, కొవ్వును కరిగించదని నిపుణులు చెబుతున్నారు. మళ్లీ రెగ్యులర్ డైట్‌కు మళ్లినప్పుడు మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, తగినంత శారీరక శ్రమ చేస్తుంటే.. క్రమపద్ధతిలో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల, మోనోడైట్‌కు బదులుగా పోషకాలన్నీ సమతులంగా ఉండే ఆహారం తీసుకుంటేనే మేలు.




## మార్కెట్లో లాభాల స్వీకరణ



ముంబై: ప్రధాన కంపెనీల షేర్లలో మదుపరులు లాభాలు స్వీకరించడంతో పాటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు పెట్టుబడులు వెనక్కి తీసుకోవడంతో ప్రామాణిక సూచీలు గురువారం భారీగా నష్టపోయాయి. ఒక దశలో 679 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. చివరికి 542.47 పాయింట్ల నష్టంతో 82,184.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.80 పాయింట్లు క్షీణించి 25,062.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 24 నష్టపోగా.. ట్రెంట్ షేరు 3.92 శాతం పతనమై సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టెక్ మహీంద్రా 3.15 శాతం క్షీణించగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటక్ బ్యాంక్ షేర్లు ఒక శాతానికి పైగా నష్టపోయాయి. బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలూ 0.50 శాతం వరకు తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో ఫోకస్డ్ ఐటీ 2.27 శాతం, ఐటీ 1.90 శాతం, టెక్ 1.54 శాతం, ఎఫ్ఎంసీజీ 1.09 శాతం, రియల్టీ 1.03 శాతం తగ్గాయి.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
శనివారం
26 । జూలై । 2025


## ఉద్యోగులకు షాక్ ఇవ్వనున్న ఇంటెల్.. త్వరలో 25 వేల మంది తొలగింపు..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో సంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఇంటెల్ తాజాగా భారీగా ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ది న్యూయార్క్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. సంస్థ త్వరలోనే 25,000 మందికిపైగా ఉద్యోగులను తొలగించనుంది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం అంటే సుమారు 15,000 ఉద్యోగాలను తగ్గించింది. గతేడాది 15 వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించింది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని నివేదిక వెల్లడించింది. 2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఉద్యోగుల తొలగింపును ధృవీకరించింది. పునర్నిర్మాణ ఖర్చులతో సహా కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఆదాయం 12.9 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ప్రస్తుత త్రైమాసికంలో సంస్థ ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తోంది. ఇంటెల్ సీఈవో లిప్-బు టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో సంస్థ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను ప్రస్తావించారు. గత కొన్ని నెలలుగా పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నాయన్నారు. సంస్థను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రతి స్థాయిలో జవాబుదారీతనం పెంచడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఆగస్టులో 15 రోజులు బ్యాంకులకు సెలవులు.. ముందే ప్లాన్ చేసుకోండి




**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు ఆగస్టులో బ్యాంకు పనుల కోసం వెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ముందు ఈ నెల బ్యాంకు సెలవుల వివరాలు తెలుసుకోండి. ఎందుకంటే ఈసారి ఆగస్టు నెలలో బ్యాంకులకు దాదాపు 15 రోజులు సెలవులు ఉన్నాయి. అంటే మిగతా 15 రోజులే బ్యాంకులు పని చేయబోతున్నాయి. ఈ సెలవుల్లో పండుగలు, ఆదివారాలు, రెండో, నాలుగో శనివారాలు కూడా ఉన్నాయి. అయితే ఈ సెలవులు రాష్ట్రాన్ని బట్టి మారవచ్చు. కాబట్టి మీ బ్యాంకు పనులను ముందుగానే ప్లాన్ చేసుకోండి, అవసరమైన పనులు చేసుకోవడంలో ఇబ్బంది కలగకుండా చూసుకోండి.

ఆగస్టు 2025లో బ్యాంకు సెలవుల పూర్తి జాబితా

3 ఆగస్టు 2025 - ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

8 ఆగస్టు 2025 - టెండాంగ్‌లో రమ్ ఫట్ (సిక్కిం, ఒడిశా) కారణంగా హాలిడే

సిక్కిం, ఒడిశాలో ఈ రోజున ప్రత్యేక గిరిజన పండుగ జరుపుకుంటారు. ఇలాంటి పరిస్థితులో రెండు రాష్ట్రాలలో బ్యాంకులు బంద్ ఉంటాయి.

9 ఆగస్టు 2025 - రక్షా బంధన్ (ఉత్తర భారత రాష్ట్రాలు) రోజున హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, భువనేశ్వర్, గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో బ్యాంకులు మూసివేయబడతాయి.

10 ఆగస్టు 2025 - ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు హాలిడే

13 ఆగస్టు 2025 - దేశభక్తి దివస్ (మణిపూర్)

మణిపూర్‌లో ఈ రోజును ప్రత్యేక రాష్ట్ర స్థాయి పండుగగా జరుపుకుంటారు. అందువల్ల, ఇక్కడ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు.

15 ఆగస్టు 2025 - స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు

దేశవ్యాప్తంగా జాతీయ సెలవుదినం కారణంగా ఈ రోజు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు మూసివేయబడతాయి. 16 ఆగస్టు 2025 -జన్మాష్టమి, పార్సీ నూతన సంవత్సరం సందర్భంగా గుజరాత్, మిజోరాం, మధ్య ప్రదేశ్, చండీగఢ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, సిక్కిం, తెలంగాణ, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, ఉత్తర్?ప్రదేశ్, బిహార్, ఛత్తీస్ గఢ్, జార?ండ్, మేఘాలయ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో సెలవు

17 ఆగస్టు 2025 - ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

19 ఆగస్టు 2025 - మహారాజా బీర్ బిక్రమ్ కిషోర్ మాణిక్య బహదూర్ పుట్టినరోజు సందర్భంగా త్రిపురలో బ్యాంకులకు సెలవు

23 ఆగస్టు 2025 - నాలుగో శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

24 ఆగస్టు 2025 - ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

25 ఆగస్టు 2025 - శ్రీమంత శంకరదేవుని తిరుభావ తిథి నేపథ్యంలో అసోంలో బ్యాంకులకు హాలిడే

27 ఆగస్టు 2025 గణేష్ చతుర్థి సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, గోవా ప్రాంతాల్లో హాలిడే

28 ఆగస్టు 2025 నువాఖై, గణేష్ చతుర్థి నేపథ్యంలో ఒడిశా, గోవా ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు

31 ఆగస్టు 2025 - ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

సకాలంలో పూర్తి చేసుకోండి

ఈ సెలవుల్లో, చెక్ క్లియరెన్స్, నగదు లావాదేవీలు, బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ప్రభుత్వ పని లేదా డీడ్ సమర్పణలో ఆలస్యం జరగవచ్చు. కాబట్టి మీ పనులను ముందే ప్లాన్ చేసుకోవడం మంచిది. సెలవులు ఉన్నప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్, UPI సేవలు, ATMలలో నగదు విత్ డ్రా వంటి వాటిని వినియోగించుకోవచ్చు.

# కుబేరుల సరసన సుందర్ పిచాయ్..

## మిడిల్ క్లాస్ టూ బిలియనీర్.. ఆస్తి ఎంతంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** మల్టీనేషనల్ టెక్ దిగ్గజం గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ అంటే తెలియని వారు ఉండరు. ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ప్రపంచ స్థాయి కంపెనీ సీఈఓగా ఎదిగారు. అంతే కాదు దాదాపు దశాబ్ద కాలంగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఇప్పుడు మరో ఘనత సాధించారు. ప్రపంచ కుబేరుల సరసన చేశారు. బిలియనీర్‌గా అవతరించారు. 10 సంవత్సరాలుగా ఆల్ఫాబెట్ సంస్థకు సీఈఓగా సేవలందిస్తున్న సుందర్ పిచాయ్ తాజాగా బిలియనీర్స్ క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల నివేదిక తెలిపింది. ఆల్ఫాబెట్ షేర్లు క్రితం రోజు 4.1 శాతం మేర పెరిగిన క్రమంలో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ సంపద భారీగా పెరిగింది. ఆయన నికర సంపద విలువ 1.1 బిలియన్ డాలర్లు దాటినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అలాగే ఫోర్బ్స్ బిలియనీర్స్ ఇండెక్స్‌లోనూ సుందర్ పిచాయ్ నెట్ వర్త్ 1.2 బిలియన్ డాలర్లుగా ఉంది. టెక్నాలజీ రంగంలో వ్యవస్థాపక సభ్యుడు కాని సీఈఓ బిలియనీర్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం అనేది అరుదైన విషయంగా బ్లూమ్ బర్గ్ పేర్కొంది. ఫేస్‌బుక్ అధినేత మార్క్ జుకర్‌బర్గ్, ఎన్విడియా అధిపతి జెన్సెన్ హువాంగ్ వంటి వారు కంపెనీలు పెట్టి ఈక్విటీ వాటాలు అందుకున్నారని గుర్తు చేసింది. గూగుల్ పేరెంట్ సంస్థ ఆల్ఫాబెట్ జూలై 24వ తేదీ బుధవారం రోజు త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 96.4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ సంస్థ 28.2 బిలియన్ డాలర్ల లాభాలు అందుకుంది. ఈ క్రమంలోనే ఆల్ఫాబెట్ షేరు ఒక్కసారిగా దూసుకెళ్లింది. క్రితం ట్రేడింగ్ సెషన్లో 4.1 శాతం పెరగడంతో వాటాదారుల సంపద భారీగా పెరిగింది. సుందర్ పిచాయ్ వాటా విలువ పెరగడంతో ఆయన బిలియనీర్ల క్లబ్‌లోకి చేరినట్లు బ్లూమ్ బెర్గ్ తెలిపింది

**మధ్య తరగతి టూ బిలియనీర్..**

తమిళనాడులోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన సుందర్ పిచాయ్ ఇప్పుడు బిలియనీర్ల సరసన చేరడం గమనార్హం. 1993లో ఆయన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో స్కాలర్ షిప్ అందుకున్నారు. స్టాన్ ఫోర్డ్‌లో చదువు పూర్తి చేశాక 2004లో గూగుల్‌లోకి ఓ సాధారణ ఉద్యోగిగా అడుగుపెట్టారు. సంస్థ అభివృద్ధి కోసం కృషి చేశారు. ప్రస్తుతం ప్రపంచాన్ని శాసిస్తున్న గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ వంటి ఆవిష్కరణలు ఆయన ఆలోచనల నుంచే పుట్టుకొచ్చాయి. ఈ క్రమంలో 2015లో ఆయన సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది 2025, ఆగస్టులో సీఈఓగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటారు.

## భారత్-యూకే డీల్.. 75 వేల ఐటీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్- బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల మధ్య వాణిజ్యంలో ఒక మైలురాయిగా చెప్పవచ్చు. ఈ చారిత్రక ఒప్పందం సుదీర్ఘంగా సాగిన చర్చలు ఫలించి జూలై 25వ తేదీన ఇరు దేశాల ప్రధాన మంత్రుల సమక్షంలో డీల్ కుదిరింది. ఇరు దేశాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ద్వారా భారత ఎగుమతుల్లో 99 శాతం వస్తువులపై సుంకాలను బ్రిటన్ తగ్గించింది. దీంతో వేల కొద్ది ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. బ్రిటన్‌కు మన ఎగుమతులు 2040 నాటికి 60 శాతం మేర పెరగనున్నాయని అంచనా. ఈ క్రమంలో వ్యవసాయం నుంచి ఐటీ రంగం వరకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా ఐటీ రంగం గురించి ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. బ్రిటన్‌లోని భారతీయ కంపెనీలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద 3 సంవత్సరాల పాటు సామాజిక భద్రత చెల్లింపులు చేయాల్సిన పని లేదు. దీంతో 900 కంపెనీలు, 75 వేల మందికి పైగా భారతీయ ఐటీ ఉద్యోగులకు ప్రయోజనం కలుగనుంది. ప్రస్తుతం భారత ఐటీ పరిశ్రమకు రెండో అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా బ్రిటన్ ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ డీల్ ద్వారా అక్కడ భారాన్ని తగ్గించడం ఐటీ వర్గాల్లో హర్షాతిరేకాలను కలిగిస్తోంది. భారతీయ ఐటీ, వృత్తి నిపుణులకు సడలించిన మొబిలిటీ రూల్స్, ఐటీ సంస్థలకు క్రమబద్ధీకరించిన ప్రవేశం ఈ రంగంలో వృద్ధిని బలోపేతం చేస్తాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఒప్పందం ప్రతి సంవత్సరం 75,000 కంటే ఎక్కువ మంది ఐటీ నిపుణులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపింది. ముఖ్యంగా మన దేశానికి చెందిన టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, విప్రోలు ప్రధాన లబ్ధిదారులుగా ఉండనున్నాయని పేర్కొంది. యూకేలోని భారతీయ ఉద్యోగులకు వచ్చే మూడు సంవత్సరాల పాటు బ్రిటిష్ సామాజిక భద్రతా చెల్లింపుల నుంచి మినహాయింపు కల్పించారు. దీంతో అక్కడి ఐటీ, ఇతర రంగాల్లోని ఉద్యోగులపై భారాన్ని తగ్గిస్తుందని చెప్పవచ్చు. ఈ నిర్ణయంతో భారతీయ ఉద్యోగులు, వ్యాపారాలకు ప్రతి సంవత్సరం సుమారు రూ. 4 వేల కోట్ల వరకు ఆదా చేస్తుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ ఐటీ నిపుణులు, చెఫ్‌లు, యోగా ట్రైనర్లు, సంగీతకారుల వంటి వారికి బ్రిటన్‌లో ఉద్యోగం చేసేందుకు తాత్కాలిక ప్రవేశం కల్పించారు. దీని ద్వారా కొత్త అవకాశాలు సైతం లభిస్తాయి. ఇది భారత దేశ ఐటీ, సేవల పరిశ్రమకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# ట్యాక్స్ పేయర్లపై 'ఏఐ' నిఘా..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐటీ రిటర్నులు ఫైల్ చేస్తున్నారు. అయితే, గతంలో కంటే ఇప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే నిబంధనలు పాటించేలా, తప్పుడు వ్యవహారాలను గుర్తించేందుకు ఐటీ శాఖ చర్యలు చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ సాయంతో ట్యాక్స్ పేయర్ల తీరుతెన్నులను పరిశీలిస్తున్నామని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు. ట్యాక్స్ పేయర్లు రూల్స్ పాటించేలా ఐటీ విభాగం వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను, ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లను, ఐటీ రిటర్నుల దాఖలు నమూనాలను విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. ట్యాక్స్ పేయర్లు, కంపెనీల ఆర్థిక లావాదేవీల వివరాలు వార్షిక సమాచార నివేదిక లో ఉంటాయి. ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో ఒక వ్యక్తి ఎన్నిసార్లు తన ఏఐఎస్ యాక్సెస్ చేస్తున్నారు అనేది చూస్తున్నట్లు సీబీడీటీ ఛైర్మన్ చెప్పారు. సగటున 3.5 సార్లు ఏఐఎస్ పోర్టల్ సందర్శిస్తున్నారని చెప్పారు. గతేడాది 650 కోట్లకుపైగా ట్రాన్సాక్షన్లకు సంబంధించి 40 కోట్ల ఏఐఎస్ డాక్యుమెంట్లు జెనరేట్ అయితే కేవలం 9 కోట్ల ఐటీ రిటర్నులు ఫైల్ చేసినట్లు చెప్పారు. ఐటీఆర్ ఫైల్ చేయకుండా ఏఐఎస్ యాక్సెస్ చేయడం అనేది ఫైలింగ్ ఇబ్బందులు, పన్ను చెల్లింపుదారుల ఇతర ఉద్దేశాలను సూచిస్తోందన్నారు. ఈ క్రమంలో వారికి ఈ-మెయిల్, మెసేజ్‌ల ద్వారా సమాచారం అందిస్తూ సాయం చేస్తున్నట్లు చెప్పారు. పెద్ద మొత్తంలో లావాదేవీలు నిర్వహించి ఐటీ రిటర్నులు దాఖలు చేయని, లేదా ఫైలింగ్‌లో తప్పులు చేసే వారిని గుర్తించేందుకు ఏఐ ఆధారిత డేటా విశ్లేషణ ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. పన్ను మినహాయింపులు, డిడక్షన్లకు సంబంధించి తప్పుడు క్లెయిమ్స్ చేస్తే సైతం ఏఐ గుర్తిస్తుందన్నారు. ఇప్పటికే మోసపూరిత క్లెయిమ్స్ చేసిన 1.5 లక్షలకు పైగా పాన్ కార్డులను గుర్తించినట్లు చెప్పారు. అయితే, చాలా వరకు మధ్యవర్తులు తప్పుదోవ పట్టించడం కారణంగానే జరుగుతున్నట్లు భావిస్తున్నామన్నారు. పన్ను చెల్లింపుదారులు స్వచ్ఛందంగా రూల్స్ పాటించేలా తాము తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ద్వారా విదేశీ ఆస్తుల సమాచారం ఆధారంగా 19501 మంది ట్యాక్స్ పేయర్లను సంప్రదించినట్లు గుర్తు చేశారు. దీని ఫలితంగా 62 శాతం మంది తమ రిటర్నులను అప్డేట్ చేశారని తెలిపారు. రూ. 29,208 కోట్ల విదేశీ ఆస్తులు, రూ. 1089 కోట్ల విదేశీ ఆదాయాలను వెల్లడించినట్లు తెలిపారు. డిజిటల్ సహకారాన్ని ఐటీ శాఖ బలోపేతం చేస్తోంది. అయినప్పటికీ తప్పుడు, తాత్కాలిక వివరాలు ఒక సవాల్‌గా మారుతున్నాయి. చాలా వరకు మెయిల్స్, అడ్రస్‌లు ఏజెంట్లు, మధ్యవర్తులవేనని తేలడం ఆందోళన కలిగిస్తోందని ఐటీ శాఖ చెబుతోంది. ట్యాక్స్ పేయర్లు, ఐటీ శాఖ మధ్య సమాచారా మార్పిడి సజావుగా సాగేందుకు, సేవల ప్రభావాన్ని మెరుగుపరిచేందుకు, సరైన వివరాలు ఇవ్వాలని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ చెప్పారు. ఐటీ శాఖ చేపడుతోన్న చర్యలు ట్యాక్స్ పేయర్లను శిక్షించేందుకు కాదని, వారిలో అవగాహన పెంచి, సరైన లెక్కలతో ఐటీ రిటర్నులు ఫైలింగ్

## పెరిగిన ధరలకు బ్రేక్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. భారతదేశంలో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం జులై 25, 2025న ఉదయం 6:10 గంటల సమయానికి, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,380 తగ్గి రూ. 1,00,960 స్థాయికి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,540కి పడిపోయింది. అదే సమయంలో, వెండి ధర కిలోకు రూ. 2,000 తగ్గి రూ. 1,17,100కి చేరుకుంది. ఈ ధరల పతనం దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కూడా కనిపిస్తోంది.

**దేశంలోని నగరాల వారీగా బంగారం, వెండి ధరలు**

హైదరాబాద్: 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 1,00,960, 22 క్యారెట్ల బంగారం రూ. 92,540, వెండి కిలోకు రూ. 1,27,900.

ఢిల్లీ: 24 క్యారెట్ల బంగారం రూ. 1,01,110, 22 క్యారెట్ల బంగారం రూ. 92,690, వెండి కిలోకు రూ. 1,17,900.

ముంబై: 24 క్యారెట్ల బంగారం రూ. 1,00,960, 22 క్యారెట్ల బంగారం రూ. 92,490, వెండి కిలోకు రూ. 1,17,900.

చెన్నై: 24 క్యారెట్ల బంగారం రూ. 1,00,960, 22 క్యారెట్ల బంగారం రూ. 92,540, వెండి కిలోకు రూ. 1,27,900.

బెంగళూరు: 24 క్యారెట్ల బంగారం రూ. 1,00,960, 22 క్యారెట్ల బంగారం రూ. 92,540, వెండి కిలోకు రూ. 1,17,900.

ఈ ధరలు నగరాల మధ్య స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్‌పై ఆధారపడి మారుతుంటాయి.

## ఐఆర్‌డీఏఐ ఛైర్మన్‌గా అజయ్ సేథ్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) ఛైర్మన్‌గా ఆర్థిక శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను ప్రభుత్వం నియమించింది. నియామకాల వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ నియామకానికి ఆమోదం తెలిపింది. అధికార బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడు సంవత్సరాల కాలం లేదా 65 సంవత్సరాల వయసు నిండే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన సేథ్ ఈ ఏడాది జూన్‌లోనే రిటైర్ అయ్యారు. దేబాశిష్ పాండా ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఐఆర్‌డీఏఐ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది.

## గూగుల్‌కు షాక్.. గత 10 ఏళ్లల్లో తొలిసారిగా 90 శాతం దిగువకు సెర్చ్ మార్కెట్ వాటా

**న్యూఢిల్లీ-నవభూమి:** సెర్చ్ మార్కెట్‌పై గట్టి ఆధిపత్యం కలిగిన గూగుల్‌కు ఎదురుగాలులు వీస్తున్నాయి. గత పదేళ్లల్లో తొలిసారిగా సెర్చ్ మార్కెట్‌లో గూగుల్ వాటా 90 శాతం దిగువకు పడిపోయింది. ఈ రంగంలో ఏఐ సాధనాల నుంచి గూగుల్‌కు పోటీ పెరుగుతోందని అనడానికి ఇదో సంకేతమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

ప్రస్తుతం సమాచారం కోసం జనాలు ఏఐ సాధనాల వైపు మళ్లుతున్నారని నిపుణులు చెబుతున్నారు. గూగుల్ సెర్చ్ వాటాలో దాదాపు 20 శాతం ప్రస్తుతం ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌జీపీటీ చేతిలో ఉందని చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్‌కు చెందిన బింగ్ సెర్చ్ ఇంజెన్‌ను కూడా చాట్‌జీపీటీ మించిపోయినట్టు అంతర్జాతీయ మీడియాలో ఇటీవల పలు కథనాలు వెలువడ్డాయి. గూగుల్ సెర్చ్ ఫలితాలతో పోలిస్తే చాట్‌జీపీటీ ఇచ్చే సమాచారం మరింత సంపూర్ణంగా, సమగ్రమంగా ఉంటోందని కొందరు నిపుణులు చెబుతున్నారు. యాడ్స్ బెడద తక్కువగా ఉండటంతో పాటు పర్యటన వంటివి కూడా షెడ్యూల్ చేసుకునే అవకాశం చాట్‌జీపీటీతో ఉంది. గూగుల్‌లో ప్రశ్నలను అడగడం కంటే చాట్‌జీపీతో మెరుగైన ఫలితాలు ఉంటున్నాయని చెబుతున్నారు. మరోవైపు, ఇతర సంస్థల ఏఐ సాధనాలకు పోటీగా గూగుల్ తన సెర్చ్ ఇంజెన్‌కు ఇటీవల ఏఐ మోడ్‌ను కూడా జత చేసింది. ఇక రెండో త్రైమాసికంలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ 96.2 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 14 శాతం ఎక్కువ. ఇక ఒక్కో షేర్‌పై రాబడి కూడా 22 శాతం పెరిగింది. ఎనలిస్టుల అంచనాలకు మించిన ఫలితాలు సాధించింది. అయితే, పెట్టుబడిదారుల్లో మాత్రం ఆశించిన ఆసక్తి కనిపించలేదు. ఆదాయాల వివరాలు వెల్లడయ్యాక కూడా గూగుల్ షేర్లు 2 శాతానికి మించి లాభపడలేదు. ఈసారి క్యాపిటల్ వ్యయాల కోసం గూగుల్ ముందుగా అనుకున్న దానికంటే 10 బిలియన్ డాలర్లు అదనంగా ఖర్చుచేయడం కారణమని కొందరు మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# చిరు వ్యాపారులకు జీఎస్టీ నోటీసులు..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఉదయాన్నే లేచి టీ షాప్‌లో ఒక ఛాయ్ తాగాలన్నా.. కిరాణా దుకాణానికి వెళ్లి పాల ప్యాకెట్, ఇతర నిత్యావసరాల వస్తువులు కొన్నా.. రోడ్డు పక్కన చిరు వ్యాపారుల వద్ద కూరగాయలు కొనుగోలు చేసినా.. తోపుడు బండ్ల మీద పండ్లు కొనుగోలు చేసినా.. సింపుల్‌గా జేబులో నుంచి సెల్‌ఫోన్ తీసి.. అక్కడ ఉండే యూపీఐ స్కానర్‌ను స్కాన్ చేసి.. డబ్బులు చెల్లిస్తాం. చివరికి ఆర్టీసీ బస్సు ఎక్కినా.. చిల్లర సమస్య లేకుండా ఫోన్‌తోనే టికెట్ కొనుగోలు చేస్తున్నాం. రూ. 1 నుంచి రూ. లక్ష వరకు ఒకేసారి ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం సహా ఇతర పేమెంట్ యాప్‌లను ఉపయోగించి.. క్షణాల్లో చెల్లింపులు జరిపేస్తున్నాం. దేశంలో 2016లో డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి వచ్చిన తర్వాత.. పెను మార్పులు సంభవించిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రతీ దానికి.. మన వెంట ఎల్లప్పుడూ డబ్బులు పెట్టుకునేవాళ్లం. లేదంటే డెబిట్ కార్డు పెట్టుకుని.. దగ్గర్లో ఉన్న ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేసుకునేవాళ్లం. కానీ యూపీఐ పేమెంట్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.. ఎన్ని రకాల పేమెంట్లు అయినా చేసేస్తున్నాం. అయితే ఇప్పుడు కొందరు వ్యాపారులు యూపీఐ పేమెంట్లు వద్దని చెబుతుండటం గమనార్హం.

**యూపీఐ వద్దంటున్న వ్యాపారులు**

గత కొన్ని రోజులుగా కర్ణాటకలో.. ఈ డిజిటల్ చెల్లింపులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. బెంగళూరు నగరంలోని వ్యాపారులకు యూపీఐ పేమెంట్లు తలనొప్పిగా మారాయి. రోడ్డు పక్కన బండ్లు, ఫుడ్ కోర్ట్‌లు, స్థానిక దుకాణాల్లో 'నో యూపీఐ, ఓన్లీ క్యాష్' అంటూ కొత్తగా బోర్డులు దర్శనమిస్తున్నాయి. తమ వద్ద ఏది కొన్నా దానికి నేరుగా డబ్బులే చెల్లించాలని.. యూపీఐ పేమెంట్లను అంగీకరించేది లేదని వ్యాపారులు తేల్చి చెబుతున్నారు. ఇక డిజిటల్ పేమెంట్స్‌కు బాగా అలవాటు పడిపోయిన జనం మాత్రం.. చేతిలో డబ్బులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**డిజిటల్ చెల్లింపులు ఎందుకు వద్దంటున్నారు?**

వ్యాపారులు డిజిటల్ చెల్లింపులు వద్దు అని చెప్పడానికి బలమైన కారణమే ఉంది. కొంతమంది చిరు వ్యాపారులకు.. ఇటీవల జీఎస్టీ నోటీసులు (వస్తు సేవల పన్ను) రావడంతో.. మిగిలిన వ్యాపారులు కూడా అలర్ట్ అయ్యారు. తమకు వచ్చే యూపీఐ పేమెంట్ల కారణంగానే.. లక్షలకు లక్షలు జీఎస్టీ చెల్లించాలని నోటీసులు వస్తున్నాయని.. వ్యాపారులు లబోదిబోమంటున్నారు. దీంతో డిజిటల్ చెల్లింపులపై వ్యాపారుల నుంచి తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది. తమ లావాదేవీల డేటాను అధికారులు తనిఖీ చేస్తే.. నోటీసులు జారీ చేస్తారని భయపడి వీధి వ్యాపారులు యూపీఐ చెల్లింపులను నిరాకరించడం ప్రారంభించారు.

**వ్యాపారుల భయాలకు కారణాలు**

ఇటీవల కర్ణాటక వాణిజ్య పన్నుల శాఖ యూపీఐ ట్రాన్సాక్షన్ల డేటాను ఉపయోగించి 14 వేల మంది.. పేర్లు నమోదు చేసుకోని వ్యాపారులను గుర్తించిన తర్వాత.. ఈ భయాందోళనలు ప్రారంభం అయ్యాయి. ఈ 14 వేల మంది.. జీఎస్టీ నమోదు చేసుకోవడానికి అవసరమైన పరిమితి కంటే ఎక్కువగా.. డిజిటల్ చెల్లింపులు జరిపినట్లు ఆరోపణలు వచ్చాయి. జీఎస్టీ చట్టం ప్రకారం.. ఏ బిజినెస్ అయినా.. ఏడాది టర్నోవర్ రూ. 40 లక్షలు లేదా సేవలకు రూ. 20 లక్షలు దాటితే జీఎస్టీ కోసం నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ 14 వేల మంది వ్యాపారుల్లో చాలామందికి 2021-22 ఆర్థిక సంవత్సరం నాటి పన్ను బకాయిలకు సంబంధించి నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వారిలో కొంతమంది రూ. లక్షలు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ శనివారం 26 । జులై । 2025


# హరిహర వీరమల్లు సినిమా కోట చివరి చిత్రం.. ఆయన ఏ పాత్రలో కనిపించారంటే..!



తెలుగు చిత్ర పరిశ్రమలో కోట శ్రీనివాసరావు విలక్షణ నటుడిగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. 1978లో చిరంజీవి సినిమా ప్రాణం ఖరీదు చిత్రంతో ఆయన ఇండస్ట్రీకి ఆరంగేట్రం చేశారు. కమెడియన్ గా , విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సుమారు 850 సినిమాల్లో నటించిన ఆయనని భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. అలాగే ఆయన నటనా ప్రతిభకు ప్రతీకగా తొమ్మిది నంది అవార్డులు కూడా దక్కాయి. కోట శ్రీనివాసరావు నటుడిగానే కాకుండా రాజకీయ వేత్తగానూ రాణించారు. 1999-2004 మధ్య కాలంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన తర్వాత పాలిటిక్స్‌కి దూరంగా ఉండి తన దృష్టి మొత్తం సినిమాలపైనే పెట్టారు. అనంతరం అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన ఆయన ఎక్కువగా సినిమాల్లో కనిపించలేదు. చివరిగా పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లులో నటించారు కోట. కోట నటించిన చివరి చిత్రం హరి హర వీరమల్లు జులై 24న విడుదల కాగా, ఆయన జూలై 13న కన్నుమూసిన విషయం తెలిసిందే. వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, తుదిశ్వాస విడిచారు. కోట మరణించిన 11 రోజులకి ఆయన చివరిసారి నటించిన చిత్రం 'హరిహర వీరమల్లు' థియేటర్లలో విడుదలైంది. కొద్ది సంవత్సరాలుగా సినిమాలకు దూరంగా ఉన్నా, మంచి కథలు వస్తే నటించేందుకు ఆసక్తి చూపుతూ వచ్చారు. ఈ క్రమంలో కొన్ని చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించారు కోట శ్రీనివాసరావు . అదే తరహాలో, పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాలో ఆయన ఒక కీలక పాత్రలో నటించారు.



## అమ్మడిలో ఆ బెంగ కనపడట్లేదే..?



ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి అంతకుముందు మోడలింగ్‌లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఐతే ఎప్పుడైతే ఉప్పెన బ్లాక్ బస్టర్ అయ్యిందో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫ్లోలో వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. తొలి సినిమా హిట్టు పడితే ఆ పాజిటివిటీ వేరేలా ఉంటుంది. ఐతే అదొక్కటే ఉంటే సరిపోదు తర్వాత సినిమాలు ఆడియన్స్ ని ఎంగేజ్ చేయాలి. ఒకటి కాకపోతే మరొకటైనా అదే రేంజ్ సక్సెస్ సాధించాలి. కానీ బ్యాడ్ లక్ ఏమో కానీ ఉప్పెన హిట్ తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. కృతి శెట్టి చేస్తున్న సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో ఆమె గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమా తో కూడా అమ్మడు పెద్దగా మెప్పించలేదు. సినిమా ఫలితాలు ఎలా ఉన్నా నటిగా కృతి శెట్టి కూడా అంత గొప్ప పర్ఫార్మెన్స్ లు ఇచ్చింది లేదు. అందుకే మిగతా హీరోయిన్స్ లానే ఆమెను కూడా లైట్ తీసుకున్నారు ఆడియన్స్. ప్రేక్షకులు ఆసక్తి చూపిణట్లేదు కాబట్టే దర్శక నిర్మాతలు కూడా ఆమెను తీసుకోవట్లేదు. ఐతే తెలుగులో వర్క్ అవుట్ కావట్లేదని తమిళ్ కి షిఫ్ట్ అయ్యింది కృతి శెట్టి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది కృతి. కానీ.. ఐతే సినిమాల ఛాన్స్ లు ఎలా ఉన్నా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ విషయంలో వెనక్కి తగ్గట్లేదు కృతి శెట్టి. మొదట్లో గ్లామర్ షో విషయంలో డౌట్ పడ్డ కృతి శెట్టి ఈమధ్య రెచ్చిపోయి మరీ గ్లామర్ షో చేస్తుంది. ఐతే ఈ షోల వల్ల ఏమైనా అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి.

ఐతే అవకాశాలు రావట్లేదు అనే బెంగ ఏమాత్రం తనలో కనిపించకుండా ఫోటో షూట్స్‌తో మెప్పిస్తుంది కృతి శెట్టి.

## తారక్ 'వార్ 2'.. ఆ రూట్లో ఫస్ట్ ఇండియన్ మూవీ



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ వార్-2. స్పై జోనర్ లో యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాతోనే తారక్.. బీ టౌన్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దీంతో సినీ ప్రియులు, అభిమానులు.. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందుతున్న వార్-2ను భారీ బడ్జెట్ తో ఆదిత్య చోప్రా నిర్మిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. తెలుగు, హిందీతోపాటు తమిళ భాషల్లో సినిమాను రిలీజ్ చేయనున్నారు వార్-2 మేకర్స్.: లోకేష్ కనగరాజ్ అయితే రిలీజ్ కు ముందే వార్-2 మూవీ అరుదైన ఘనత సాధించింది. క్రేజీ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. దేశవ్యాప్తంగా సినిమా డాల్బీ అట్మోస్ లో రిలీజ్ కానుంది. దీంతో భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానున్న తొలి ఇండియన్ డాల్బీ సినిమాగా వార్-2 నిలవనుంది. అందుకు గాను ఇప్పటికే మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆడియన్స్ కు స్పెషల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు ఆ నిర్ణయం తీసుకున్నట్లు మేకర్స్ తెలిపారు. దీంతో సినీ ప్రియులు, అభిమానులు.. డాల్బీ అట్మోస్ సౌండ్ ను ఫుల్ ఎంజాయ్ చేయనున్నారని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వార్-2 కొత్త శకానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు మేకర్స్. విదేశాల్లో కూడా అత్యధిక సంఖ్యలో డాల్బీ అట్మోస్ షోలను ప్రదర్శించనున్న చిత్రంగా వార్ 2 నిలవనుందని తెలిపారు మేకర్స్. అయితే రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న వేళ.. మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. పవర్ ప్యాక్డ్ గా ఉన్న గ్లింప్స్.. అందరినీ ఆకట్టుకుని సోషల్ మీడియాలో అలరిస్తోంది. అదే సమయంలో ఇప్పుడు మరిన్ని అప్డేట్స్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. తెలుగులో ఓ భారీ ఈవెంట్ ను కూడా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. జూనియర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్ గా అటెండ్ అయ్యి.. మరింత బజ్ క్రియేట్

## సర్దార్‌పై శ్రద్ధ లేదు ఎందుకు..?



బాలీవుడ్ లో పదుల సంఖ్యలో సినిమాలు రిలీజ్ అవుతుంటే ఒకటి అర మాత్రమే ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాలకు అక్కడ గడ్డుకాలం నడుస్తుంది. బాలీవుడ్ లో ఒకప్పుడు సంచలన విజయాలు అందుకున్న వారైనా సరే తమ సినిమాలతో దారుణమైన ఫలితాలు అందుకుంటున్నారు. దీని వెనుక రీజన్స్ ఏంటంటూ బాలీవుడ్ సినీ విశ్లేషకులు సమీక్ష చేస్తున్నా వాళ్లకి కూడా అంతుచిక్కని ప్రశ్నగా ఇది ఉంది. ఐతే ఈ క్రమంలో స్టార్ సినిమాల రిలీజ్ డేట్ పై కూడా అటు ఇటుగా ఉన్నారు. లేటెస్ట్ గా అజయ్ దేవగన్ నటించిన సన్ ఆఫ్ సర్దార్ 2 ని అసలైతే జూలై 25న అంటే నేడు రిలీజ్ చేయాలని అనుకున్నారు. సినిమా ప్రమోషన్స్ లో కూడా జూలై 25న రిలీజ్ అనే ప్రమోట్ చేశారు. కానీ రీసెంట్ గా రిలీజై సూపర్ హిట్ కలెక్షన్స్ తో దూసుకెళ్తున్న సైయారా ముందు అజయ్ దేవగన్ సినిమా నిలబడలేదని సినిమా రిలీజ్ వాయిదా వేశారు. లోకేష్ కనగరాజ్ సన్ ఆఫ్ సర్ధార్ 2 సినిమా జూలై 25న రిలీజ్ అవ్వాల్సి ఉన్నా.. దాన్ని ఆగష్టు 1కి వాయిదా వేశారు. ఈ వాయిదా వెనుక రీజన్ సైయారా మూవీ కలెక్షన్స్ తో దూసుకెళ్లడమే అని అంటున్నారు. సైయారా కాస్త దూకుడు తగ్గాక రిలీజైతే సినిమాకు ప్లస్ అని భావిస్తున్నారు. అజయ్ దేవగన్ ఒక యువ నటీనటులు చేసిన సినిమాతో పోటీ పడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. అది కూడా ఆల్రెడీ ఆ సినిమా రిలీజై వారం తర్వాత కూడా అజయ్ సన్ ఆఫ్ సర్దార్ 2 వస్తుంది. తెలుగులో రాజమౌళి డైరెక్టర్ చేసిన మర్యాద రామన్న సినిమానే హిందీలో సన్ ఆఫ్ సర్దార్ సినిమా రీమేక్ చేశారు. ఐతే మాత్రుక సినిమా సీక్వెల్ చేయలేదు కానీ అజయ్ దేవగన్ ఆ ప్రయత్నం చేశారు. సినిమా ట్రైలర్ ఈమధ్యనే రిలీజై ఓకే అనేలా ఉంది. మరి సూపర్ హిట్ తెలుగు సినిమాకు సీక్వెల్ హిందీలో రావడం విశేషంగానే ఉన్నా ఆ సినిమాపై ఆశించిన స్థాయి బజ్ లేకపోవడం కష్టమే అని చెప్పొచ్చు. సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాతో అజయ్ దేవగన్ ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమా రిలీజ్ అవుతున్న రోజే దడక్ 2 కూడా వస్తుంది. ఆ సినిమా కూడా సర్దార్ కి ఒక త్రెట్ గా మారుతుందని అంటున్నారు. మరి సర్దార్ ఏం చేస్తాడన్నది మరో వారంలో తెలుస్తుంది.

## నేను తెలివున్న బ్యూటీని..పూజా హెగ్డే



ఇప్పటి తరం బాలీవుడ్, టాలీవుడ్ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న నటి పూజా హెగ్డే గురించి తాజా చర్చ నడుస్తోంది. ఇటీవల ఆమె సినిమాల ఎంపిక, వ్యక్తిగత జీవితం, సోషల్‌మీడియా ఆక్టివిటీపై అనేక రకాల కథనాలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ ప్రారంభంలో మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా పేరు తెచ్చుకున్న ఈ ముంబై బ్యూటీ, ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలో 'ఒక లైలా కోసం' సినిమాతో ఎంట్రీ ఇచ్చారు. కానీ 'దువ్వాడ జగన్నాథం', 'మహర్షి', 'అల వైకుంఠపురములో' సినిమాలతో మాత్రం ఆమె స్టార్ హీరోయిన్ల జాబితాలో నిలిచారు.అయితే 2ఏళ్లుగా పూజా కెరీర్‌లో పరాజయాల పరంపర చోటు చేసుకుంటోంది. 'రాధే శ్యామ్', 'బీస్ట్', 'సర్కారువారి పాట' వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో ఆమె కెరీర్‌పై పెద్ద సవాల్ నెలకొంది. అయినా ఆమె గ్లామర్‌కు మాత్రం డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. ఆమె అడుగుపెట్టిన ప్రతి ఈవెంట్‌లో ఫోటోగ్రాఫర్ల కెమెరాలు ఒక్కసారి కూడా విరామం తీసుకోకుండా క్లిక్‌మని మోగుతున్నాయి. ఇటీవల పూజా హెగ్డే ముంబైలో జరిగిన ఒక ఫ్యాషన్ ఈవెంట్‌లో ధైర్యంగా, ఒప్పైన డీప్ నెక్ కౌచర్ డిజైనర్ గౌన్‌లో దర్శనమిచ్చారు. ఈ ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడమే కాకుండా, బోల్డ్‌గా మారిన పూజాపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరైతే ఆమెకు 'సెల్ఫ్‌కాన్ఫిడెన్స్' అంటూ బ్రావో అంటుం డగా, మరికొందరు మాత్రం 'ఇది అవసరమా?' అంటూ విమర్శలు చేస్తున్నారు. తాను ఓ బ్యూటీ మాత్రమే కాదు, తలలో తెలివి కూడా ఉన్నానని పూజా స్పష్టం చేశారు.

## అందాల జాన్వీ.. ఒక్కో మూవీకి రూ.కోటి పెంచేస్తుందా?



ఇప్పుడు రీసెంట్‌గా జాన్వీ సెట్స్ లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే తన టాలీవుడ్ డెబ్యూ దేవరకు రూ.5 కోట్లు రెమ్యునరేషన్ అందుకున్న జాన్వీ.అలనాటి అందాల తార శ్రీదేవి వారసురాలిగా జాన్వీ కపూర్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. అటు బాలీవుడ్ లో.. ఇటు టాలీవుడ్ లో పలు సినిమాల్లో యాక్ట్ చేస్తూ బిజీబిజీగా గడుపుతోంది ముద్దుగుమ్మ. టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కపూర్.. ఆ సినిమాలో ఎంతో అందంగా కనిపించి మెప్పించిందనే చెప్పాలి. ఆ మూవీ సీక్వెల్ లో కూడా లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం మరో స్టార్ హీరో రామ్ చరణ్ పెద్ది సినిమాలో యాక్ట్ చేస్తోంది జాన్వీ. స్పోర్ట్స్ కమ్ రూరల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ.. వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది. అందుకు అనుగుణంగా చిత్రీకరణను పూర్తి చేస్తున్నారు మేకర్స్. ఇప్పుడు రీసెంట్ గా జాన్వీ సెట్స్ లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే తన టాలీవుడ్ డెబ్యూ దేవరకు రూ.5 కోట్లు రెమ్యునరేషన్ అందుకున్న జాన్వీ.. ఇప్పుడు పెద్ది మూవీకి గాను రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలుగులో రెండో చిత్రానికే కోటి రూపాయలను అమ్మడు పెంచేసిందని సమాచారం. అదే సమయంలో అల్లు అర్జున్- అట్లీ సినిమాలోని ఓ రోల్ కోసం మేకర్స్ ఇటీవల జాన్వీ కపూర్ ను సంప్రదించారట. దీంతో ఆ సినిమాకు మరో కోటి పెంచేసి మొత్తంగా రూ. 7 కోట్ల పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. రెమ్యునరేషన్ తగ్గించమని జాన్వీతో మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కానీ ఆమె మాత్రం వెనక్కి తగ్గడం లేదని టాక్ వినిపిస్తోంది. అలా పారితోషికం విషయంలో యంగ్ బ్యూటీ శ్రీలీలను జాన్వీ కపూర్ ఫాలో అవుతున్నట్లు ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే జాన్వీ కపూర్ ను సినిమాలోకి తీసుకుంటే.. నార్త్ లో కూడా యూజ్ అవుతుందని భావించే మేకర్స్ ఆమెను సంప్రదిస్తున్నారని అర్థమవుతుంది. కానీ ఆమె మాత్రం రెమ్యునరేషన్ పెంచుకుంటూపోతోందని వినికిడి.

## 'సీక్రెట్ మౌంటైన్ ప్రాజెక్ట్' కోసం సీఈఓని కలిసిన ఏ.ఆర్ రెహమాన్



ప్రముఖ సంగీత దిగ్గజం ఏ.ఆర్. రెహమాన్ తన "సీక్రెట్ మౌంటైన్ ప్రాజెక్ట్" కోసం సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌ను కలుసుకున్నాడు. ఈ భేటీ గురించి రెహమాన్ తన సోషల్ మీడియాలో పంచుకుంటూ, ఆల్ట్‌మన్ కార్యాలయంలో ఆయనను కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో తాము "సీక్రెట్ మౌంటైన్" అనే తమ వర్చువల్ గ్లోబల్ బ్యాండ్ గురించి చర్చిం చారని, అలాగే సంగీత రంగంలో కొత్త ఆవిష్కరణల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ టూల్స్‌ను ఎలా ఉపయోగించుకోవచ్చు అనే అంశంపై మాట్లాడినట్లు వెల్లడించారు. భారతదేశంలోని సృజనాత్మక మైండ్స్‌ను ప్రోత్సహిం చడానికి మరియు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి టూల్స్‌ను వినియోగించడంపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామ్ ఆల్ట్‌మన్‌తో దిగిన ఫోటోను కూడా ఏ.ఆర్. రెహమాన్ పంచుకున్నారు."సీక్రెట్ మౌంటైన్" అనేది ఏ.ఆర్. రెహమాన్ రూపొందించనున్న ఒక డిజిటల్, మల్టీమీడియా ప్రాజెక్ట్. ఇది "మెటా బ్యాండ్"ను కలిగి ఉంటుంది, ఇది సంగీతం, సాంకేతికతతో కలగలిసి ఉంటుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావాలని రెహమాన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

## తల్లి అవాలనుంది మృణాల్ ఠాకూర్



ఆడవాళ్లకు మాతృత్వం అనేది ఎంతో గర్వం. ఆడదానిగా పుట్టాక అమ్మ అని పిలిపించుకోవాలని ఎవరికైనా ఉంటుంది. దానికి ఎంతటి సెలబ్రిటీలైనా మినహాయింపు కాదు. అందరిలానే తనకు కూడా అమ్మ కావాలని ఉన్నట్టు సక్సెస్‌ఫుల్ హీరోయిన్, మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ చెప్తున్నారు. అయితే అమ్మడి కామెంట్స్ విని అంతా షాకవుతున్నారు. టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హీయిన్లలో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. మృణాల్ ముందు బాలీవుడ్ లో పరిచయమైనా అక్కడ తనకు రావాల్సిన గుర్తింపు రాలేదు. అయితే ఏ ముహూర్తాన సీతారామం సినిమా చేశారో కానీ అప్పట్నుంచి మృణాల్ కెరీర్ టర్న్ అయిపోయింది. సీతారామంతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు మృణాల్. ఆ రూట్లో ఫస్ట్ ఇండియన్ మూవీ ఆ సినిమా తర్వాత అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. కానీ మృణాల్ మాత్రం చాలా సెలెక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో అడివి శేష్ హీరోగా షానియెల్ డియో దర్శకత్వంలో డెకాయిట్ అనే సినిమా చేస్తున్న మృణాల్ మరో వైపు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ నటించిన సన్నాఫ్ సర్దార్2 రిలీజ్ కు ముస్తాబవుతుంది. ఆ చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న మృణాల్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకూడా త్వరగా పెళ్లి చేసుకుని, పిల్లలను కనాలని ఉందని చెప్పిన మృణాల్, ఫ్యూచర్ లో భర్త, పిల్లలతో కలిసి ఉన్న లైఫ్ గురించి నిరంతరం కలలు కంటుంటానని అన్నారు. కానీ ప్రస్తుతానికి మాత్రం తన ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ఇంకా ఇండస్ట్రీలో చాలా చేయాలనుకుంటున్నట్టు మృణాల్ తెలిపారు. కెరీర్ పరంగా ఫుల్ గా శాటిస్‌ఫై అయ్యాకే వ్యక్తిగత జీవితంపై ఫోకస్ చేస్తానని మృణాల్ చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే మృణాల్ ఈ విషయంలో చాలా తెలివిగానే ఆలోచిస్తున్నారు. పెళ్లి తర్వాత ఎంతలేదన్నా హీరోయిన్లకు ఆఫర్లు తగ్గడం కామన్. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మృణాల్ పర్సనల్ లైఫ్ పై ఫోకస్ చేయడం

## మైనర్ బాలికపై అత్యాచారం.. క్రికెటర్ యశ దయాల్‌పై ఫోక్సో కేసు



**జైపూర్-నవభూమి:** ఐపీఎల్ క్రికెటర్ యశ్ దయాల్‌పై మరో లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే ఆ ఆర్సీబీ బౌలర్‌పై యూపీలో ఓ కేసు ఉన్న విషయం తెలిసిందే. జైపూర్‌లోని సంగనీర్ పోలీస్ స్టేషన్‌లో యశ్ దయాల్‌పై కేసు బుక్ అయినట్లు ఓ ఎఫ్ఐఆర్ ద్వారా తెలిసింది. రెండేళ్లుగా ఆ మైనర్ బాలికను రేప్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. క్రికెట్ కెరీర్ కల్పిస్తానని చెప్పి 17 ఏళ్ల అమ్మాయిని యశ్ దయాల్ లైంగికంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సితాపురలోని ఓ హోటల్‌కు ఆ బాలికను రమ్మని లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఇటీవలే అలహాబాద్ హైకోర్టు దయాల్‌కు రక్షణ కల్పించిన విషయం తెలిసిందే. ఓ మహిళను రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్టు చేయరాదు అని ఇటీవల అలహాబాద్ హైకోర్టు తీర్పును ఇచ్చింది. జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఆ ఆదేశాలు జారీ చేసింది. అరెస్టుపై స్టే విధించాలని దయాల్ పెట్టుకున్న పిటీషన్‌కు ధర్మాసనం స్పందించింది.27 ఏళ్ల ఆర్సీబీ క్రికెటర్ దయాల్‌పై జూలై 6వ తేదీన కేసు నమోదు చేశారు. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో ఆ కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 69వ సెక్షన్(మాటలతో మోసం చేసి, లైంగికంగా వాడుకోవడం) కింద కేసు బుక్ చేశారు.

## ఫైనల్లో హంపి



**జార్జియా-నవభూమి:** ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న మహిళల చెస్ వరల్డ్‌కప్ భారత్‌కు దక్కడం ఖాయమైంది. తెలుగు క్రీడాకారిణి కోనేరు హంపి అద్భుత విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన హోరాహోరీగా సాగిన సెమీస్‌లో హంపి 5-3తో చైనా జీఎం లీ టింగ్జీని ఓడించింది. అంతకుముందు జరిగిన రెండు క్లాసిక్ గేమ్‌లు 1-1తో డ్రా అయ్యాయి. ఇక టైబ్రేక్‌లో 15 నిమిషాల తొలి రెండు ర్యాపిడ్ గేమ్‌లు టై అయ్యాయి. ఆ తర్వాత జరిగిన 10 నిమిషాల ర్యాపిడ్ గేముల్లోని తొలి పోరులో టింగ్జీ గెలిచింది. మిడిల్ గేమ్‌లో పాన్‌ను చేజార్చుకొన్న కోనేరు.. ఎండ్ గేమ్‌లో ఇబ్బందుల్లో పడింది. దీంతో రెండో గేమ్‌ను డ్రా చేసుకుంటే చాలు...లీ ఫైనల్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టుగానే టింగ్జీ బోర్డుపై పట్టుబిగించింది. గేమ్ దాదాపుగా డ్రాకు చేరువైంది. కానీ, పట్టువదలకుండా పోరాడిన హంపి.. ఆ గేమ్‌ను గెలిచి 3-3తో సమం చేసింది. ఆ తర్వాత జరిగిన మూడో సెట్‌లోని రెండు బ్లిట్జ్ గేముల్లో భారత జీఎం పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి గేమ్‌లో తెల్లపావులతో ఆడిన హంపి.. లీని చిత్తు చేసింది. ఇక రెండో గేమ్‌ను డ్రా చేసుకొంటే హంపి ఫైనల్ చేరినట్టే. కానీ, సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉన్న కోనేరు.. టింగ్జీ ఆటకట్టించింది. దీంతో ఫైనల్ బెర్త్ దక్కించుకున్న హంపి..టీనేజ్ ఐఎం దివ్య దేశ్‌ముఖ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. బుధవారం నాటి పోరులో నెగ్గిన దివ్య ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఫైనల్ శనివారం నుంచి జరుగుతుంది.

## సింధుకు ఉన్నతి షాక్



**చాంగ్జౌ-నవభూమి:** యువ షట్లర్ ఉన్నతి హుడా పెను సంచలనం సృష్టించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధును చిత్తు చేయడం ద్వారా తన కెరీర్‌లో అతి పెద్ద విజయం సాధించింది. చైనా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇందుకు వేదికైంది. ఇక..సాత్విక్ జోడీ కూడా క్వార్టర్‌ఫైనల్ చేరగా, హెచ్ఎస ప్రణయ్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్లో 17 ఏళ్ల ఉన్నతి ఒక గేమ్ కోల్పోయినా వదలకుండా పోరాడి 21-16, 19-21, 21-13తో సింధును ఇంటిదారి పట్టించింది. ఓ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో సహచర భారత క్రీడాకారిణి చేతిలో ఓడిపోవడం ఏడేళ్లలో సింధుకిదే తొలిసారి. హుడా క్వార్టర్‌ఫైనల్లో జపాన్‌కు చెందిన మూడో సీడ్ అకానె యమగూచిని ఢీకొంటుంది. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి 21-19, 21-19తో ఎనిమిదో సీడ్ ఇండోనేసియా జంట లియో రోలీ/బగాస్ మౌలానాపై గెలుపొంది రౌండ్ -8కి చేరింది. సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రణయ్ 21-18, 15-21, 8-21 ఆరో సీడ్ చౌ టీన్ చెన్ (త్రైపీ) చేతిలో పోరాడి ఓడాడు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**